MANA PRAGATHI NEWS
MANAPRAGATHI NEWS CHANNEL

జిల్లా ప్రగతి
# మన ప్రగతి
ప్రతి అక్షరం ప్రగతి కోసం
...తెలుగు జాతీయ దిన పత్రిక

RNI-TEL/2014/56375

**విలేకరులు కావలెను**

పాఠకుల ప్రజాధరణ పొందుతున్న మన ప్రగతి తెలుగు జాతీయ దినపత్రికలో పనిచేయుటకు

స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ, మండల విలేకరులు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత

సంప్రదించండి :
మేదరబోయిన శ్రీనివాస్ (ఎడిటర్)
M.A., B.Ed.
సెల్ : 8341423389, 6281163825

Published from hyderabad, circulated to hyderabad, nalgonda, khammam, Rangareddy, Waramgal, Amaravathi,kadapa,kurnool,

హైదరాబాద్ సంపుటి:11 సంచిక:253 శనివారం 24 మే 2025 పేజీలు:11 వెల:5 సంపాదకులు: మేదరబోయిన శ్రీనివాస్

## ఆపరేషన్ సిందూర్‌తో గట్టి జవాబిచ్చాం




- ప్రపంచానికి మన సత్తాను చాటగలిగాం
- ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తి లేదు
- ఢిల్లీలో బిఎస్ఎఫ్ కార్యక్రమంలో అమిత్ షా

మన ప్రగతి న్యూస్/ న్యూఢిల్లీ,
ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు బుద్ధి చెప్పడమే గాకుండా, భారత సైనిక శక్తి పాటవాన్నిప్రపంచానికి తెలియ చేశామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ రాజధానిలో జరిగిన 22వ బీఎస్ఎఫ్ ➢ మిగతా 2వ పేజిలో..

## కోటాలోనే ఎందుకీ ఆత్మహత్యలు

- ప్రభుత్వం వీటిని ఎందుకు పట్టించుకోవడం లేదు
- వరుస ఆత్మహత్యలపై నిలదీసిన సుప్రీం ధర్మాసనం



మన ప్రగతి న్యూస్/ న్యూఢిల్లీ,
రాజస్థాన్‌లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. కోటాలోనే ఇలాంటివి ఎందుకు చోటుచేసుకుంటున్నాయంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ ఏడాది ఇప్పటికే 14 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారంటూ నిలదీసింది. కోటా, ఐఐటీ-ఖరగ్‌పుర్‌లకు చెందిన ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్యల కేసులను విచారించిన జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం.. ఎఫ్ఐఆర్ నమోదులో పోలీసుల వైఖరిని తప్పుపట్టింది. ఐఐటీ- ఖరగ్‌పుర్‌కు చెందిన విద్యార్థి (22) ఆత్మహత్యకు సంబంధించిన కేసును సుప్రీం విచారించింది. మే 4న హాస్టల్ గదిలో ఉరివేసుకొని మరణించగా.. పోలీసులు మాత్రం మే 8న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేసు నమోదుకు నాలుగు రోజులు ➢ మిగతా 2వ పేజిలో..

# ఎన్నికలప్పుడే రాజకీయాలు..

- అందరినీ కలుపుకుని పోతా
- రాష్ట్రాభివృద్ధి కోసం ప్రధానిని కలుస్తానే ఉంటా
- కెసిఆర్ తన 40 ఏళ్ల అనుభవాన్ని అభివృద్ధికి కేటాయించాలి
- నిమ్జ్ భూ బాధితులకు న్యాయం చేస్తాం
- వారికి పరిహారం న్యాయయం చేసే బాధ్యత జగ్గారెడ్డిదే
- జహీరాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి



మన ప్రగతి న్యూస్/ సంగారెడ్డి,
ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లయినా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు ➢ మిగతా 2వ పేజిలో..

## కవిత లేఖపై స్పందించాల్సిన అసవరం లేదు

### డాడీ..డాటర్ వ్యవహారంతో మాకేం పని.. కుటుంబ పార్టీలతో దేశానికి నష్టం: కిషన్ రెడ్డి

మన ప్రగతి న్యూస్/ హైదరాబాద్,
కెసిఆర్‌కు ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ పూర్తి అంతర్గత విషయం అని.. దానికి అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఓ మునిగిపోతున్న నావ అని అన్న ఆయన.. అలాంటి పార్టీలో ఇలాంటి ఘటనలు జరగడం మామూలే అని పేర్కొన్నారు. డాడీ-డాటర్ ఉత్తరం ఓ డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత ఎందుకు ఉత్తరం రాశారు తనకు తెలియదని.. కానీ, కెసిఆర్, కవితల మధ్య మాటలు లేవని ఉత్తరం ద్వారా తెలిసిందని పేర్కొన్నారు. కుటుంబ ➢ మిగతా 2వ పేజిలో..

## అవును నేనే లేఖ రాసా

- అయినా అది ఎలా లీకయ్యిందన్నదే ప్రశ్న
- కెసిఆర్ దేవుడు...ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయి
- ఉన్న విషయాలనే లేఖ ద్వారా తెలియ చేశా
- ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు



మన ప్రగతి న్యూస్/ హైదరాబాద్,
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు లేఖ రాయడంపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. కేసీఆర్‌కు తాను లేఖ రాశానని చెప్పారు. రెండు వారాల క్రితమే తాను లేఖ రాశానని.. ఆ లేఖ ఎలా లీక్ అయ్యిందో తనకు అర్థం కావడం లేదన్నారు. అమెరికా నుంచి హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న కవితను మీడియా ప్రతినిధులు లేఖ అంశంపై ప్రశ్నించారు. దీనికి స్పందించిన కవిత.. నిజమే ఆ లేఖ తానే రాశానని స్పష్టం చేశారు. ఇదే సమయంలో కొన్ని సంచలన కామెంట్స్ చేశారామె. నేను కేసీఆర్‌కు లేఖ రాశాను. రెండు వారాల క్రితమే కేసీఆర్‌కు లేఖ రాశాను. నా అభిప్రాయాలను లేఖ ద్వారా తెలియజేశాను. కేసీఆర్‌కు రాసిన లేఖ ఎలా లీక్ అయిందో తెలియడం లేదు. కేసీఆర్ దేవుడు.. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయి. కేసీఆర్‌కు నేను రాసిన లేఖ బయటకు వస్తే.. పార్టీలో ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటీ-. కేసీఆరే ➢ మిగతా 2వ పేజిలో..

## మళ్లీ జడలు విప్పుతున్న కరోనా

- ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కేసుల నమోదు
- అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక



మన ప్రగతి న్యూస్/ విజయవాడ/హైదరాబాద్, యావత్ ప్రపంచాన్నీ వైరస్‌తో వణికించిన కరోనా మహమ్మారి మళ్లీ జడలు విప్పుతోన్న సూచనలు కనిపిస్తున్నాయి. దేశంలో ➢ మిగతా 2వ పేజిలో..

## ఆస్తుల పంపకంపై నాదెండ్లతో ఉత్తమ్ చర్చలు

- పౌరసరఫరాల భవనం తెలంగాణకు అప్పగింత
- వివాదాలు లేకుండా చర్చించుకోవాలని నిర్ణయం

మన ప్రగతి న్యూస్/ విజయవాడ
నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలోనే ఉమ్మడి ఏపీలో తెలంగాణ బిల్లు పాస్ అయిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆ క్రెడిట్ అప్పటి స్పీకర్‌గా నాదెండ్లకు ఇవ్వాలన్నారు. ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. ఇరు రాష్ట్రాల విధానాలు, బెటర్ టెక్నాలజీ గురించి చర్చించినట్లు తెలిపారు. కాకినాడ పోర్ట్ నుంచి రైస్ ఎక్స్ పోర్ట్ చేస్తున్నామని.. ఇల్లీగల్ రైస్ కట్టడి గురించి మాట్లాడినట్లు చెప్పారు. ఆస్తుల బదలాయింపు ➢ మిగతా 2వ పేజిలో..

## కేంద్రానికి భారీగా డివిడెండ్

### 2.69 లక్షల కోట్ల రూపాయలు చెల్లించనున్న ఆర్‌బిఐ

మన ప్రగతి న్యూస్/ ముంబై
కేంద్రంలోని మోదీ సర్కారుకి ఆర్‌బిఐ భారీగా నజరానా ఇస్తోంది. ఏకంగా కేంద్ర ప్రభుత్వానికి రూ. 2.69 లక్షల కోట్ల డివిడెండ్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇవ్వబోతోంది. 2025 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ 2.69 లక్షల కోట్ల రూపాయల రికార్డు డివిడెండ్‌ను చెల్లించనుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేంద్రానికి రూ. 2,68,590.07 కోట్ల మిగులును బదిలీ చేయడానికి శుక్రవారం ఆమోదం తెలిపింది. కాగా, ఇటీవల కేంద్రం ప్రకటించిన యూనియన్ బడ్జెట్‌లో ఆర్‌బీఐ సహా ప్రభుత్వ రంగ బ్యాంకుల డివిడెండ్ల రూపంలో కేంద్ర ➢ మిగతా 2వ పేజిలో..

## మరోమారు నోరు పారేసుకున్న పాక్ సైన్యం

- భారత్‌కు హెచ్చరికలు
- సింధూ నీటిని ఆపేస్తే..మీ ఊపిరి నిలిపేస్తామంటూ ప్రేలాపనలు
- పాక్ ఆర్మీ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ తాజా వ్యాఖ్యలు



ఇస్లామాబాద్,మే 23 : భారత్‌ను ఉగ్రవాదులు ఎలా రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారో.. అదే తరహాలో పాక్ మిలటరీ అధికారులు సైతం వ్యాఖ్యలు చేస్తున్నారు. ఉగ్రవాదుల భాషనే అక్కడి ఉపయోగిస్తున్నారు. తాజాగా పాకిస్థాన్ ➢ మిగతా 2వ పేజిలో..

జిల్లా ప్రగతి మన ప్రగతి ప్రతి అక్షరం ప్రగతి కోసం RNI-TEL/2014/56375 ...తెలుగు జాతీయ దిన పత్రిక



# ఎన్నికలప్పుడే రాజకీయాలు

**మొదటిపేజీ తరువాయి..** అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పులబాధ నుంచి తప్పించామని.. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేసేందుకు కంకణం కట్టు-కున్నామని స్పష్టం చేశారు. ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని సిఎం రేవంత్ వెల్లడించారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామని అన్నారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులు అసెంబ్లీకి రావాలని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీ 40 ఏళ్ల రాజకీయ అనుభవాన్ని మాకు చెప్పండని కోరారు. పదవి ఉంటేనే వస్తా అంటే ఎలా? అని ప్రశ్నించారు. మేము పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నామని.. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన పోరాడాలని హితవు పలికారు. ఏ రోజు తాను సీఎంగా అహంకారానికి పోలేదని చెప్పారు. మీరు అండగా ఉంటే అద్భుతాలు చేస్తామని.. ప్రపంచంలో తెలంగాణని గొప్ప రాష్ట్రంగా తీర్చుదిద్దుతామని తెలిపారు. రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి కలిగించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసాని 12 వేలకు పెంచి సహాయం అందిస్తున్నామని చెప్పారు. భూమి లేని రైతులకు కూడా సహాయం అందిస్తున్నామని తెలిపారు.. వరి వేసుకుంటే ఉరే అని ఆనాటి సీఎం అన్నారని.. కానీ నేడు వరి పంటకు బోనస్ ఇస్తున్నామన్నారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకం కోసం 5500 కోట్లు-కేటాయించామని.. కోటి మంది మహిళలను కొటేశ్వరులు చేయాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ కి వచ్చిన వారు మన ఆడబిడ్డలు చేసిన వస్తువులను చూశారన్నారు.. మహిళలే బస్సులు కొని ఆర్టీసీకి కిరాయి ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు- వివరించారు. ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకుని సోనియమ్మ స్ఫూర్తితో ఆడబిడ్డలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని భరోసా ఇచ్చారు.తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న యువతకు గత పదేళ్లుగా ఉద్యోగాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాను ముందున్న అన్న వ్యక్తి ఇంట్లో మాత్రం అందరికి ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కోసం చర్యలు తీసుకుంటు-న్నామని.. మీ అందరూ అండగా ఉంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని చెప్పారు.అలాగే సీఎం రేవంత్‌రెడ్డి జగ్గారెడ్డి గురించి మాట్లాడారు. జగ్గారెడ్డి భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేస్తారు. వారికి ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత జగ్గారెడ్డికి అప్పజెబుతున్నా. వారికి మంచి భోజనం పెట్టించి జగ్గారెడ్డి పట్టాలు ఇస్తారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం ప్రత్యేక సమీక్ష చేసి నిధులు మంజూరు చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు...ఆ తర్వాత అభివృద్ధి మన అజెండా. సంజీవ రెడ్డి, సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ కి రెండు కళ్ళలాంటి వారు. పటాన్ చెరు మినీ ఇండియా ప్రాంతం. ఐఐఊర, ఇఉర, కఒః, ఇక్రిశాట్ ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో వచ్చినవే.. సింగూరు నుంచి మంజీరా జలాలు హైదరాబాద్ దాహార్తిని తీరుస్తున్నాయి. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మారుస్తాంఅని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

## కవిత లేఖపై స్పందించాల్సిన అసవరం లేదు

**మొదటిపేజీ తరువాయి..** పార్టీలు దేశానికి ప్రమాదకరమని అన్నారు. కెసిఆర్ సొంతపార్టీ ఎమ్మెల్యేలనే దగ్గరకు రానివ్వరని కిషన్ రెడ్డి తెలిపారు. 14 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న తనకే అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని పేర్కొన్నారు. కేంద్రమంత్రి అయ్యాక కూడా కెసిఆర్ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని మండిపడ్డారు. పార్టీ కేడర్‌ను కెసిఆర్ కలవట్లేదని స్వయంగా కవిత తనతో చెప్పిందని, బిఆర్ఎస్ పార్టీ డాడీ, డాటర్, సన్, సన్-ఇన్ లా.. పార్టీ అని విమర్శించారు.ఇకపోతే సైనికులను కించపరిచేలా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం సరికాదని, దేశం ప్రశాంతంగా ఉందంటే సైనికులే కారణమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..2018 ఎన్నికలప్పుడే బిఆర్ఎస్ పొత్తు అంటే వ్యతిరేకించామని, రాజకీయంగా మమ్మల్ని తిట్టండి, సైనికులను కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సర్జికల్ స్ట్రైక్ పై మాజీ సిఎం కెసిఆర్, కవిత ఆధారాలు అడిగారని అదే తరహాలో ఇప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వస్తే మేడిగడ్డపై సీబీఐ విచారణ చేయిస్తామని తమ మేనిఫెస్టోలో పెట్టామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు. బీటలు వారుతున్న పరిస్థితిలో కాంగ్రెస్ కు తెలివి వచ్చిందని.. సీబీఐ విచారణకు ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షుడుగా తాను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబ పార్టీలు ప్రజల కొంపలు ముంచుతాయన్నారు. ఆ ఉత్తరం ఓ డ్రామా.. డాడీ డాటర్‌ల మధ్య మాటలు లేవని ఇప్పుడే తెలిసిందన్నారు. ఆ పార్టీ గురుంచి పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఆ పార్టీ కి భవిష్యత్తు లేదని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ ప్రత్యామ్నాయం అని ప్రజలు అనుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు...

## మరోమారు నోరు పారేసుకున్న పాక్ సైన్యం

**మొదటిపేజీ తరువాయి..** మిలటరీ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి అదే రీతిలో వ్యవహరించారు. భారత్‌పై ఆగ్రహాన్ని ఆయన తన మాటల్లో వ్యక్తపరిచారు. గురువారం పాకిస్థాన్‌లోని ఒక యూనివర్సిటీలో అహ్మద్ షరీఫ్ చౌదరి ప్రసంగిస్తూ.. మీరు మా నీటిని నిలిపి వేస్తే.. మేము మీ ఊపిరిని ఆపేస్తామంటూ భారత్‌కు వ్యతిరేకంగా కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలు దాదాపుగా లష్కరే తోయిబా చీఫ్ హఫీజ్ సయీద్ చేసిన వ్యాఖ్యలను పోలి ఉన్నాయి. పాక్ మిలటరీ ప్రతినిధి చేసిన ఈ వ్యాఖ్యలు భారత్‌ను బెదిరించినట్లుగా ఉందనే ఓ చర్చ సైతం సాగుతోంది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ తీసుకున్న అతిపెద్ద నిర్ణయాల్లో సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం ఒకటి. ఈ నిర్ణయం తీసుకున్న అనంతరం ఇదే రీతిలో దాదాపుగా ఇదే తరహాలో లష్కరే తోయిబా చీఫ్ స్పందించిన విషయం విదితమే. పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సరిగ్గా నెల రోజులకే పాకిస్థాన్ మిలటరీ ప్రతినిధి అహ్మద్ షరీఫ్ చౌదరి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మరోవైపు ఆయన చేసిన ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 1960ల్లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఉగ్రదాడి దృష్ట్యా దీని అమలును న్యూదిల్లీ నిలిపివేసింది.

## పదవీ విరమణ రోజూ 11 తీర్పులు

### చరిత్ర సృష్టించిన జస్టిస్ ఓకా

మన ప్రగతి న్యూస్ న్యూఢిల్లీ,సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎఎస్ ఓకా చరిత్ర సృష్టించారు. తన పదవీ విరమరోజు సాంప్రదాయాల్ని పక్కనపెట్టి పనే పరమావధి అని చేసి చూపించారు. ఎంతో ప్రేమ ఉన్న తన తల్లిని కోల్పోయి ఒక్క రోజు కూడా గడవగముందే కోర్టుకు హాజరయ్యారు. అంతేకాదు, ఏకంగా చివరి రోజున 11 తీర్పులు ఇచ్చారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఓకా శుక్రవారం పదవీ విరమణ చేయబోతున్నారని బార్ అండ్ బెంచ్ ప్రకటించింది. దీనికి ముందు రోజు ముందు ఓకా తన తల్లి చనిపోవడంతో అంత్యక్రియలకు హాజరు కావడానికి ముంబైకి బయలుదేరి వెళ్లారు. ఒక్క రోజులోనే ఢిల్లీకి తిరిగివచ్చి కోర్టుకు హాజరయ్యారు. పదవీ విరమణ రోజున పని చేయకూడదనే సంప్రదా యాన్ని పక్కనపెట్టి జస్టిస్ ఓకా తన సాధారణ బెంచ్‌లో భాగంగా 11 తీర్పులు వెలువరించారు. తర్వాత చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్‌తో కలిసి ఉత్సవ బెంచ్‌కి వెళ్లారు. ఈ వారం ప్రారంభంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయిన ఓకాకు సుప్రీంకోర్టు అడ్వకేట్స్ ఆన్ రికార్డ్ అసోసియేషన్ అభినందన సభ ఏర్పాటు చేసింది. ఆ సభలో జస్టిస్ ఓకా మాట్లాడుతూ చివరి రోజున పని చేయకూడదనే సంప్రదాయంతో తాను ఏకీభవించనని సభా ముఖంగా ప్రకటించారు. పదవీ విరమణ చేసే న్యాయమూర్తి చివరి రోజున పని చేయకూడదనే సుప్రీంకోర్టులో అనుసరించే ఒక సంప్రదాయాన్ని నేను ఆమోదించను. ఆ సంప్రదాయాన్ని వదిలించు కోవడానికి మనకు కొంత సమయం పడుతుంది, కానీ కనీసం చివరి రోజున నేను రెగ్యులర్ బెంచ్‌లో కూర్చుని కొన్ని తీర్పులు ప్రకటించడంలో నాకు సంతృప్తి ఉందని ఆయన చెప్పారు.

## సొంతింటి కల నెరవేరబోతుంది ఎమ్మెల్యే జారె

- పేదలకు ఇల్లు అంటేనే కాంగ్రెస్
- నిత్యవసర పథకాలు అంటేనే కాంగ్రెస్



మన ప్రగతి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో

అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్వగ్రామమైన గండుగులపల్లి గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ గృహాలకు అర్హత పొందిన లబ్ధిదారులకు హక్కుపత్రాలను గండుగులపల్లి క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులకు గృహహక్కుల కోసం కృషి చేస్తోందన్నారు. ప్రతి పేద కుటుంబం తల దాచుకునే ఇంటిని కలిగి ఉండాలనే లక్ష్యంతో ఇందిరమ్మ గృహాల అమలను వేగంగా అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి ఎంపీఓ రామారావు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లక్కపేట ఆలయం హుండీ లెక్కింపు..



మన ప్రగతి న్యూస్/ పరకాల:

పరకాల పట్టణంలోని మల్లక్కపేట శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ హుండీ ని శుక్రవారం ఆలయ ఈవో వెంకటయ్య ఆధ్వర్యంలో హుండీలను లెక్కించారు. ప్రతి సంవత్సరం రెండు పర్యాయాలు ఆదాయ హుండీ లెక్కింపు లు ఉంటాయని తెలిపారు. కార్తీక పౌర్ణమి నుండి హనుమాన్ జయంతి వరకు హుండీ ఆదాయం 82355 రూ.లు. వచ్చినట్లు తెలిపారు. ఈ లెక్కింపులో ఆలయ చైర్మన్ అంబీరు మహేందర్, ధర్మకర్త మండలి దావు జ్యోతి రాజిరెడ్డి, బాలరాజు, దొమ్మటి శంకరయ్య, మరియు ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## అవును నేనే లేఖ రాసా

> మొదటి పేజి తరువాయి

మా నాయకుడు. కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తాం. లేఖ రాయడంలో పర్సనల్ ఎజెండా ఏమీ లేదని కవిత చెప్పుకొచ్చారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ ముందుకు పోతుందని వెల్లడించారు. తనకు పార్టీ, కేసీఆర్‌తో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ప్రతిపక్ష నాయకులు సంబర పడొద్దని.. వాళ్లకు కోతికి కొబ్బరి చిప్పదొరికినట్టయ్యిందన్నారు. 'నేను నాకొడుకు గ్రాడ్యుయేషన్ సెర్మనీ పూర్తి చేసుకుని అమెరికా నుంచి వెళ్లి వచ్చే లోపల మరేదో లేఖ లీకైందని చెప్పి గత రెండు మూడు రోజులుగా హంగామా జరుగుతున్నట్లు- తెలుస్తోంది. ఈ సందర్భంగా నేను చెప్పదలుచుకున్నది ఒక్కటే. రెండు వారాల కిందట కేసీఆర్‌కి లేఖ రాయడం జరిగింది. గతంలో కూడా నా అభిప్రాయాలను కేసీఆర్‌కు లేఖ ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ సారి కూడా లేఖ రాశాను. నేను మొన్ననే చెప్పాను. కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయి అని. చెప్పిన కొద్ది రోజుల్లోనే నేను అంతర్గతంగా కేసీఆర్ కి రాసిన ఉత్తరం బహిర్గతం కావడంతో పార్టీలో ఏం జరుగుతుందో అన్నది మనమందరం ఆలోచించాల్సిన విషయం. నేను వేరే విషయాలు ఏం చెప్పలేదు. నేను కేవలం పార్టీలో అన్ని స్థాయిల్లో ఉన్న నాయకులందరూ అనుకుంటున్న విషయాలు దాదాపు సగం తెలంగాణ ప్రజలు అనుకుంటు-న్న విషయాలను మాత్రమే నేను పెద్ద ఎత్తున చెప్పడం జరిగింది. తనకు ఎలాంటి పర్సనల్ ఎజెండా లేదు. తనకు వ్యక్తిగతంగా ఎవరి మీద ద్వేషం లేదు. ఎవరి మీద ప్రేమ లేదు. కానీ నేను రాసిన లేఖ. అంతర్గతంగా రాసిన లేఖ బహిర్గతమైందంటే దీని వెనుక ఉన్నది ఎవరు అనేది ఆలోచించుకోవాల్సిన విషయమని కవిత వ్యాఖ్యానించారు.

## కేంద్రానికి భారీగా డివిండెండ్

> మొదటి పేజి తరువాయి

ఖజానాకు రూ.2.56 లక్షల కోట్లు సమకూరుతాయని కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. అయితే, ఇప్పుడు ఒక్క ఆర్‌బీఐనే అంచనాకు మించి డివిడెండ్ కేంద్రానికి చెల్లిస్తోంది.ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన, భారత రిజర్వ్ బ్యాంక్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ 616వ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

## ఆస్తుల పంపకంపై నాదెండ్లతో ఉత్తమ్ చర్చలు

> మొదటి పేజి తరువాయి

గురించి మాట్లాడుకున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర విభజనలో సివిల్ స్లపై సగం బిల్డింగ్ ఏపీకి వెళ్ళిందని.. రెసిడెంట్స్ ప్లాట్ 16 పంజాగుట్టలో ఉన్నాయి. తెలంగాణకే రాబోతున్నాయని స్పష్టం చేశారు. తెలంగాణ సివిల్ స్లపై ఆఫీస్ బిల్డింగ్ ఇరుగ్గా ఉందని.. బయట మీటింగ్ లు పెట్టాల్సి వస్తోందన్నారు. ఫుడ్ రిలేటెడ్ డిపార్ట్ మెంట్ లు ఇక్కడే ఉండాలని ఈ ఏపీ బిల్డింగ్ అడిగినట్లు తెలిపారు. జూన్ 1 నుంచి పూర్తి బిల్డింగ్ మనకు అప్పగిస్తున్నారని స్పష్టం చేశారు. సివిల్ స్లపై ఆస్తులపై చర్చలు జరిగాయని.. కార్పొరేషన్ కు ఉన్న ఆస్తుల బదిలీ మీద మాట్లాడుతున్నట్లు-వెల్లడించారు. అనంతరం ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడారు. ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు ఉండాలని... ఎవ్వరూ సమస్యలు ఎదుర్కోవద్దని.. ప్రజలకు మేలు చెయ్యాలని మా ఉద్దేశం. వీలైనంత త్వరగా మంచి వాతావరణంలో కలిసి ముందుకు వెళ్లాలని నిర్ణయం. 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఏపీ సివిల్ స్లపై భవన్ ను పూర్తిగా తెలంగాణకు అప్పగిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో అమల్లో ఉన్న టెక్నాలజి మార్పులను మేము అందుకుంటాం. తెలంగాణలో కొన్ని అద్భుతమైన సంస్కరణలు చేశారు. కాకినాడ నుంచి పిలిప్పిన్ కు బియ్యం ఎగుమతి చేస్తున్నాం.. దానికి అవసరమైన అన్ని సౌకర్యాల మీద చర్చించాం. ఆస్తుల బదిలీ జరగాల్సిన అవసరం ఉంది. రైతాంగానికి మేలు జరిగేలా ఆహార భద్రతలో లోపాలు లేకుండా చెయ్యాలని ఉద్దేశ్యం. జూన్ 12 నుంచి పాఠశాలల్లో సన్న బియ్యం అందించనున్నాం. ఎక్స్ పోర్ట్ మీద కూడా చర్చించాం... వినియోగదారులకు మేలు రకమైన బియ్యం అందుబాటు ధరలో ఉండాలనేది మా ఉద్దేశ్యం అని మంత్రి వ్యాఖ్యానించారు.

## మళ్లీ జడలు విప్పుతున్న కరోనా

గత నాలుగు రోజులుగా అక్కడక్కడా కరోనా మాట వినిపిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయి. అయితే, తాజాగా తెలంగాణలో కరోనా కేసు నమోదు నమోదైంది. హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఒక డాక్టర్‌కు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపోతే కడపలో కరోనా పాజిటివ్ కేసు నమోదు అయ్యింది. నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన 75 ఏళ్ల మహిళ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం కడప రిమ్స్‌లో చేరింది. వృద్ధురాలికి తీవ్ర జ్వరం ఉండటంతో అనుమానించిన వైద్యులు గత రాత్రి కరోనా పరీక్షలు చేశారు. ఈ నేపథ్యంలో ఆమెకు కరోనా సోకినట్లు- రిమ్స్ వైద్యులు తేల్చారు. వృద్ధురాలికి వైద్యులు చికిత్స అందజేస్తున్నారు.

## ఆపరేషన్ సిందూర్‌తో గట్టి జవాబిచ్చాం

**మొదటిపేజీ తరువాయి..** పదవి పురస్కార కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్'ను ప్రశంసించారు. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, బీఎస్ఎఫ్, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అద్భుతంగా పనిచేశాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆపరేషన్ విజయవంతమైందన్నారు. గతంలో పాకిస్థాన్ ఆధ్వర్యంలో జరిగిన దాడులకు ఆయా ప్రభుత్వాలు తగిన సమాధానం ఇవ్వలేదని అమిత్ షా విమర్శించారు. కానీ 2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పరిస్థితి మారిందన్నారు. ఉగ్రవాద దాడులకు గట్టి సమాధానం ఇవ్వడమే కాదు, భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశామన్నారు. 2014లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఉరీలో జరిగిన దాడి దేశాన్ని కలచివేసింది. ఈ దాడిలో భారత సైనికులను ఉగ్రవాదులు దారుణంగా హతమార్చారు. దీనికి సమాధానంగా భారత సైన్యం మొదటిసారిగా శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లి సర్జికల్ స్ట్రయిక్ నిర్వహించింది. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేసింది. ఈ సర్జికల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా భారత సైన్యం శక్తిని చాటిచెప్పింది. ఉరీ దాడి తర్వాత, 2019లో పుల్వామాలో మరో దాడి జరిగింది. ఈ దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సమాధానంగా భారత వైమానిక దళం ఎయిర్ స్ట్రయిక్ నిర్వహించి, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్ ద్వారా భారత్.. సాయుధ బలగాల సామర్థ్యాన్ని మరోసారి నిరూపించిందన్నారు. పహల్గామ్ దాడి తరవాత తగిన గుణపాఠం చెబుతామని ప్రదాని బీహార్‌లో ప్రకటించారని, అందుకు అనుగుణంగానే ఉగ్ర శిబిరాలపై దాడి చేశామని అన్నారు. కానీ పాక్ మాత్రం జనావాసాలు, విమాన స్థావరాలపై దాడులకు తెగించిందని అన్నారు. వాటిని మన రక్షణ దళాలు సమర్థంగా తిప్పికొట్టడమే గాకుండా పాక్‌కోలుకోలేనివిధంగాజవాబిచ్చామనిఅమిత్‌షా అన్నారు.

## కోటాలోనే ఎందుకీ ఆత్మహత్యలు

**మొదటిపేజీ తరువాయి..** ఆలస్యం ఎందుకు అయ్యిందని సంబంధిత పోలీసు అధికారిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసులను తేలికగా తీసుకోవద్దని, చాలా తీవ్రత కలిగిన అంశాలని పేర్కొంది. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలకు సంబంధించి మార్చి 24న ఇచ్చిన తీర్పును ప్రస్తావించిన న్యాయస్థానం.. ఇటువంటి కేసుల్లో ఎఫ్ఐఆర్ త్వరగా నమోదుచేయడం ఎంతో ముఖ్యమని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా పోలీసు అధికారి, ఐఐటీ ఖరగ్‌పుర్ తరఫు న్యాయవాది ఇచ్చిన వివరణలపై సుప్రీం ధర్మాసనం అసంతృప్తి వ్యక్తంచేసింది. కోటాలో నీట్ కు సన్నద్ధమవుతోన్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకోగా.. ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడాన్ని ధర్మాసనం తప్పుపట్టింది. గతంలో న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ధిక్కరిస్తున్నారని, ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని నిలదీసింది. సంబంధిత పోలీసు అధికారి విధి నిర్వహణలో విఫలమయ్యారని, కోర్టు ఆదేశాలను ఆయన పాటించలేదని పేర్కొంది. దీనిపై జులై 14 సదరు పోలీసు అధికారి హాజరై వివరణ ఇవ్వాలని సమన్లు జారీచేసింది. రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారు? కోటాలోనే విద్యార్థులు ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నారు? ఈ విషయంపై ఎందుకు ఆలోచించడం లేదని రాజస్థాన్ ప్రభుత్వం తరఫు న్యాయవాదిని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. ఇందుకు న్యాయవాది బదులిస్తూ.. ఆత్మహత్యల కేసులను పరిశీలించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు-చేశామని చెప్పారు.

జిల్లా ప్రగతి
మన ప్రగతి
ప్రతి అక్షరం ప్రగతి కోసం
....✍ తెలుగు జాతీయ దిన పత్రిక
RNI-TEL/2014/56375

శనివారం
24.05.2025

# నాసిరకంగా సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ కాలువ నిర్మాణం

- పనుల పై ప్రభుత్వం వెంటనే సమగ్రంగా విచారణ జరిపించాలి
- పాత డిజైన్ ప్రకారమే సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణం చెపట్టాలి.
- డిస్ట్రిబ్యూటర్ కాలువలు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలి.
- సీతారామ ప్రాజెక్ట్ కాలువ పనులు పూర్తి కాకుండానే ఏలా ప్రారంభిస్తారు.
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ముగ్గురు మంత్రులకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సూటి ప్రశ్న.




మన ప్రగతి న్యూస్/ ములకలపల్లి

ములకలపల్లి: సీతారామ ప్రాజెక్టు కాలువ నాసిరకంగా నాణ్యత లేని కట్టడాల పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్రంగా విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో పరిధిలోని మాధరం-పూసుగూడెం అడివి ప్రాంతంలో పాస్ వే పిల్లర్ కూలిన ఘటన స్థలాన్ని సిపిఎం బృందం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.. సీతారామ ప్రాజెక్టు కాలువ కట్టడాలు డొల్లతనం తో నిర్మణ కట్టడాలు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించాకుండా మండల పరిధిలోని వి.కె రామవరం లో ఉన్న పంప్ హౌస్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏట్లా ప్రారంభోత్సవం చేస్తారని సూటి ప్రశ్న... సీతారామ కాలువ తవ్వి బయట పోసిన మట్టి మీద సరైన బెస్ లేని మట్టి మీద పాస్ వే పిల్లర్లు కూలిపోయి కాలువ ప్రవాహానికి ఆటంకం అలుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ ప్లాన్ లో 3 రిజర్వాయర్లు ను ఏర్పాటు చేయాలని ప్లాన్ ఉన్నప్పటికీ దాని ఎత్తేసి ప్లాన్ మార్చి ఇప్పుడు పంప్ హౌస్ ద్వారా నడిపించాలని సూస్తున్నారని మొదటి ప్లాన్ ప్రకారం రిజర్వాయర్ల ను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. పంప్ హౌస్ దగ్గర కూడా అనేక చోట్ల క్రాక్ లు వచ్చాయని అన్నారు. సీతారామ ప్రాజెక్టు కాలువ ఆయకట్టు 6లక్షల 75 ఎకరాల భూములకు సాగు నీరు అందించాలని డిజైన్ లో ఉందని ఉమ్మడి జిల్లా ముగ్గురు మంత్రులు సీతారామ ప్రాజెక్ట్ ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీరు సస్యశ్యామలంగా అందిస్తామని పెద్ద ప్రకటనలు చేస్తూ న్నారని జిల్లా రైతాంగాన్ని మోసం చేస్తున్నారు. డొల్లతనం తో ఉన్న కాలువ తో మీరు ఎలా రైతాంగానికి సాగునీరు అందిస్తారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా ముగ్గురు మంత్రులను సూటిగా ప్రశ్నించారు. వేల క్యూసెక్కుల నీటిని కాలువలో వదిలితే కాలువ కింద ఉన్న గ్రామాలు, సాగు భూములు నీటి ప్రవాహనికి నాసిరకంగా నాణ్యత లేని కాలువ కట్టడాల కారణంగా ప్రమాదంలో పడే అవకాశం ఉందని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈ కాలువ నిర్మాణం సూమారు 1000 కిలోమీటర్ల దూరం ఉందని మొట్టమొదటి డిజైన్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో రిజర్వాయర్ ను ఏర్పాటు చేసి భద్రాద్రి జిల్లా రైతాంగానికి డిస్ట్రిబ్యూటర్ కాలువల ద్వారా సాగునీరు అందించాని డిజైన్ లో ఉందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం డిజైన్ మార్చి భద్రాద్రి జిల్లా రైతాంగానికి అన్యాయం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు నాసిరకం కట్టడాల పై సమగ్రంగా విచారణ జరిపించి దీనికి బాధ్యులైనవారందరిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో వెంటనే రిజర్వాయర్ల ను నిర్మించి భద్రాద్రి జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు కాలువ లో నాసిరకం లోపాలను సరిదిద్దే పనులు చేయాకపోతే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతాంగాన్ని సమీకరించి ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మాచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ,రైతు సంఘం జిల్లా నాయకులు కొండబోయిన వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, పాల్వంచ సిపిఎం మండల కార్యదర్శి పాకాల వెంకట్రావు, వూకంటి రవికుమార్, నిమ్మల మధు,గొగ్గల ఆదినారాయణ,కుంజా రాంమూర్తి, బైరు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి మండల అధ్యక్షుడిగా తేళ్ల చెన్నయ్య ఏకగ్రీవంగా ఎన్నిక



మన ప్రగతి న్యూస్/ములకలపల్లి

ములకలపల్లి మండల తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఎన్నిక మరియు గ్రామ కమిటీల ప్రకటన జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వాసిరెడ్డి రామనాథం మరియు అశ్వారావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సంస్థ గత ఎన్నికల ఇంచార్జ్ చెరుకూరి చలపతిరావు మరియు అశ్వరావుపేట నియోజక వర్గ తెలుగుదేశం ఇంచార్జ్ కట్రం స్వామి పర్యవేక్షణలో పై ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ములకలపల్లి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా తిరిగి తేళ్ళ చెన్నయ్యను, ప్రధాన కార్యదర్శిగా చల్లా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా కనకం వెంకటేశ్వర్లు తోపాటు మిగతా సభ్యులు ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేసర్ లక్ష్మణరావు, ఎండి జబ్బార్, గుమ్మడి దేవస్వామి, కొనకండ్ల దుర్గాప్రసాద్, మాచినేని సత్యనారాయణ, అన్నపురెడ్డిపల్లి పార్టీ అధ్యక్షులు పానుగంటి రామారావు, బిక్కుమల్ల సుధాకర్, మిరియాల శంకరరావు, జంగలి వెంకటేష్, తానం సత్యనారాయణ, కేసరి రాములు, డాక్టర్ పి ప్రదీప్, భాస్కర్ రావు, ఊట్ల కొండలరావు, సుధాకర్, గంద్ర వెంకటేశ్వరరావు తదితరులు సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. జగన్నాధపురం గ్రామ కమిటీ అధ్యక్షులుగా కంటే రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కనకం రాము, తాళ్లపాయ గ్రామ కమిటీ అధ్యక్షులుగా కేసర్ వసంతరావు, ప్రధాన కార్యదర్శిగా కొండ్రు శ్రీను, పొగళ్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులుగా కుప్పిలి ప్రదీప్ కుమార్, కార్యదర్శిగా కోటోజు భాస్కర్, మూక మామిడి పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడుగా కేసరి రామరాజు, ప్రధాన కార్యదర్శిగా కుంజ శివకుమార్, ముత్యాలంపాడు అధ్యక్షులుగా కుంజా వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా తాటి రాజారావు, పాత గంగారం అధ్యక్షులుగా ఊకే కోటేశ్వరరావు, కార్యదర్శిగా చీకటి సత్యనారాయణ, శీతాయి గూడెం అధ్యక్షులుగా కేసరి శ్రీను, కార్యదర్శిగా సున్నం సుమంత్, ములకలపల్లి అధ్యక్షులు బిక్కుమళ్ల సుధాకర్, కార్యదర్శి శ్రీరాముల వీరబాబు, మాదారం అధ్యక్షులు బత్తుల సీతారాములు, కార్యదర్శి వేముల సతీష్, చాపరాలపల్లి అధ్యక్షులు తన్నీరు సతీష్, కార్యదర్శి తన్నీరు పవన్ కుమార్, సీతారాంపురం అధ్యక్షులు పర్చ్ పర్శిక జగన్నాథం, కార్యదర్శి వరస వీరప్రసాద్, తిమ్మంపేట అధ్యక్షులు సోడే కేశవ్ రావు, కార్యదర్శి బిట్టా సంజీవ్ కుమార్, పూసుగూడెం అధ్యక్షులు పూణెం పాపారావు, కార్యదర్శి భూక్య బద్రు, వీకే రామవరం అధ్యక్షులు కునికుంట్ల లింగయ్య, కార్యదర్శి తాళ్లూరి సత్యనారాయణ, రామచంద్రపురం అధ్యక్షులు మిట్టపల్లి పవన్ కుమార్, కార్యదర్శి చెన్నారావు, చౌటుగూడెం అధ్యక్షులు చల్ల నాగరాజు, కార్యదర్శి చర్ల వెంకటేశ్వర్లు గా ఎన్నికయ్యారు.

# కాశి పండితులచే కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయంలో భక్తి శ్రద్ధలతో హారతి



మన ప్రగతి న్యూస్/కాళేశ్వరం:

ఉదయం కాశీ నుండి విచ్చేసిన పండితుల ఆధ్వర్యంలో కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో హారతి కార్యక్రమం నిర్వహించబడింది. సరస్వతి నవరత్న మాలా హారతి ఉత్సవాల నేపథ్యంలో ఈ ప్రత్యేక హారతి కార్యక్రమం శోభాయమానంగా జరిగింది. ప్రారంభంగా వేదఘోషల మధ్య స్వామి వారికి పూర్ణాహుతులతో హారతి సమర్పించారు. ఆలయ ప్రాంగణం పుణ్యవాతావరణంతో మార్మోగింది. కాశీ పండితులు ఆలయ ఆచార సంప్రదాయాల మేరకు హారతి నిర్వహించి, భక్తులకు దివ్యానుభూతిని కలిగించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమం అనంతరం పూజారులకు ఘన స్వాగతం పలికారు. ఈ హారతి కార్యక్రమం సరస్వతి నవరత్న మాలా ఉత్సవాల్లో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది.



# నరేష్ తల్లి అంతిమ యాత్రలో పాల్గొన ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్..



మన ప్రగతి న్యూస్/కేసముద్రం:

నారాయణపురం గ్రామం,పీక్ల తండా వాసి ఎమ్మెల్యే పిఆర్వో గుగులోతు నరేష్ మాతృమూర్తి కీఎఎశేఎగుగులోతు భిక్కి అనారోగ్యం తో మృతి చెందగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్..అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని మనోధైర్యం కల్పించారు. వారితో పాటు అల్లం నాగేశ్వరరావు మండల నాయకులు,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# సూర్యాపేట డిఎంహెచ్ వోను భాధ్యతల నుండి తప్పించిన ప్రభుత్వం

మన ప్రగతి న్యూస్ సూర్యపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా లో వైద్య ఆరోగ్య శాఖ పరిస్థితి నానాటికి దారుణంగా తయారు కావడంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డిఎంహెచ్ వొ డాక్టర్ కోట చలం ను డిఎంహెచ్ వొ సూర్యాపేట భాధ్యతల నుండి తప్పించారు.. ఆయన స్థానంలో ఎల్ బి నగర్ డిఎంహెచ్ వొ డాక్టర్ చంద్రశేఖర్ ను సూర్యాపేట జిల్లా కు ఇంఛార్జ్ డిఎంహెచ్ వొ గా నియమించినట్లు వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇకనుండి సూర్యపేట వైద్యశాలలు సక్రమంగా నడపాలని ఆయన అన్నారు.

# బురద రోడ్డుతో ఛత్రు నాయక్ తండవాసుల అవస్థలు



మన ప్రగతి న్యూస్/ బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని హనుమాజీపేట్ గ్రామపంచాయతీ పరిధిలోని ఛత్రు నాయక్ తాండకు వెళ్లే రోడ్డు బురద మయంగా మారింది. దీంతో తండా వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షానికి రోడ్డు బురదమయం అవుతుందని తాండవాసులు వాపోయారు. వర్షాకాలంలో రోడ్డు పై నడవలేని పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. వాహనాలు, అంబులెన్స్ లు సైతం రాలేక పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అధికారులు స్పందించి సిసి రోడ్డును నిర్మించాలని తాండావాసులు వేడుకుంటున్నారు.

# బొడ్రాయి ప్రతిష్టాపన మహొత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



మన ప్రగతి /రఘునాథపల్లి:

రఘునాథపల్లి మండలం బాంజీపేట గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్టాపన మహొత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బొడ్రాయి ప్రతిష్టాపన వేడుకలో భాగంగా గ్రామ దేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ దేవతల కృపా కటాక్షాలు గ్రామ ప్రజలపై ఉండాలని, గ్రామస్తులందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కేసారం గ్రామంలో అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ

- డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం



మన ప్రగతి న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి

కేసారం గ్రామంలో అధ్వానంగా మారినా డ్రైనేజీ వ్యవస్థ పట్టించుకునే నాధుడే లేడు. దాదాపు నెలరోజుల నుండి గ్రామంలో ఏ ఒక్క మురికి కాలువను కూడా తీయకుండా గాలికి వదిలేసిన, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచ కుండ మురికి కాలువల పరిస్థితి చాలా అధ్వానంగా తయారయ్యాయి. మురికి కాలువ నిండా మట్టి పేరుకుపోయి చాలా ఘోరస్థితికి చేరింది. కనీసం గ్రామంలో మురికి కాలువను పట్టించుకునే నాధుడు లేకుండా గాలికి వదిలేసినట్లుగా తయారైంది. ఇప్పటికైనా గ్రామపంచాయతీ వాళ్లు గ్రామాన్ని పరిశుభ్రంగా చేయాలని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురికి కాలువ పూర్తిగా మట్టితో పేరుకుపోయి దోమలు విపరీతంగా రావడం ప్రజలకు విష జ్వరాల బారిన పడే అవకాశం ఉందని గ్రామ ప్రజలు తెలియజేశారు. గ్రామపంచాయతీ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

# కాశి పండితులచే జరుగుతున్న సరస్వతి నవరత్న మాల హారతి



మన ప్రగతి న్యూస్/కాళేశ్వరం:

కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాల సందర్భంగా, గత ఎనిమిది రోజులుగా ప్రతి రోజు రాత్రి 7:30 గంటలకు సరస్వతి నవరత్నమాలా హారతి కార్యక్రమం అత్యంత వైభవంగా కొనసాగుతోంది. దీనిని ప్రసిద్ధి గాంచిన కాశీ పండితులు నిర్వహిస్తున్నారు. గంగా హారతిలో అనుభవం కలిగిన పూజారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆహ్వానించి, ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్విరామంగా నిర్వహిస్తోంది. ఈ హారతి దాదాపు 45 నిమిషాల పాటు కొనసాగుతుంది. ఇందులో తొమ్మిది ప్రత్యేక హారతులు ఉన్నాయి, ఇవి సరస్వతి నవరత్నమాల స్తోత్రంతో సాగుతాయి. ప్రతి హారతికి విశిష్టమైన ఆధ్యాత్మిక, సామాజిక ప్రయోజనాలు ఉన్నాయి:



- ఓంకార హారతి – సర్వ దోష నివారణకు.
- నాగ హారతి – సర్పదోష నివారణ, ఆరోగ్య ప్రదానం.
- పంచ హారతి– దీర్ఘాయుష్షుకు.
- సూర్య హారతి – రోగ నివారణ, ఆరోగ్య సమృద్ధి.
- చంద్ర హారతి – పాడి పంటల పుష్టి, మనశ్శాంతి.
- నంది హారతి – ధర్మం, శక్తి, విద్య దానం.
- సింహ హారతి – నాయకత్వం, ధైర్యం ప్రసాదనం.
- కుంభ హారతి – సంపద, సుఖ ప్రాప్తి.
- నక్షత్ర హారతి – నిర్మల మనస్సు, కీర్తి పొందుటకు.

- ఇంతటి ప్రాచుర్యం కలిగిన సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ప్రతి రోజు ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు. ఈ విశిష్టమైన కార్యక్రమం భక్తుల్ని ఆధ్యాత్మికతలో తేలుస్తూ, సరస్వతి దేవి కృపను పొందేందుకు అద్భుతమైన మార్గంగా నిలుస్తోంది.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించాలి

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి : కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని కొనుగోలు నిర్వాహకులను జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఆదేశించారు.శుక్రవారం పాలకుర్తి మండలంలోని ఈరవెన్ను, గూడూరు గ్రామాలలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, కొనుగోళ్ల రిజిస్టర్ లను, వడ్లు తూర్పారపట్టే విధానాన్ని పరిశీలిచి ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే దాదాపుగా ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ఈ రెండు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణను త్వరితగతిన పూర్తిచేసి, మిల్లులకు తరలించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, లారీల కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కొనుగోలు నిర్వాహకులను సూచించారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. కేంద్రానికి ధాన్యాన్ని తీసుకొచ్చి ఎన్ని రోజులు అయింది? తేమ శాతం ఎంత ఉంది? కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ధాన్యం అమ్మకాల వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా? వడ్ల తూకం సరిగా వేస్తున్నారా? అనే రైతులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ నాగేశ్వర చారి, ఎంపీడీవో ఏ.రాములు, మండల వ్యవసాయ అధికారి శరత్ చంద్ర,ఆర్ ఐ రాకేష్ తదితరులు ఉన్నారు.

# స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి

- **సమగ్ర భూ సర్వే మాత్రమే భూ సమస్యల శాశ్వత పరిష్కారం కు మార్గం**
- **సిపిఎం జిల్లా కార్యదర్శి మూకు కనకా రెడ్డి**




మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి : హరిత విప్లవ పితామహుడు డాక్టర్ స్వామినాథన్ నాయకత్వంలో 2005లో ఏర్పడిన జాతీయ వ్యవసాయ కమిషన్ నివేదిక పరిగణంలోకి తీసుకొని వ్యవసాయ ఉత్పత్తుల ధరలు నిర్ణయం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూకు కనకారెడ్డి అన్నారు.శుక్రవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని ఈరవెన్ను గ్రామంలో రెండో రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న అధ్యక్షత నిర్వహిస్తుండగా జిల్లా పార్టీ కార్యదర్శి కనకా రెడ్డి, భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర జిల్లా కమిటీ సభ్యులు బి చందు నాయక్ పాల్గొని పార్టీ నిర్మాణం పై శిక్షణా తరగతులు బోధించారు. ఈ సందర్భంగా కనకా రెడ్డి మాట్లాడుతూ సమగ్ర భూ సర్వే మాత్రమే భూ సమస్యల శాశ్వత పరిష్కారం కు మార్గం అవుతుందని అన్నారు. దేశంలో నెలకొన్న రైతు ఆత్మహత్యలు వ్యవసాయ సంక్షోభం పరిష్కారం కోసం యూపీఏ వన్ ప్రభుత్వం నియమించిన స్వామినాథన్ కమిషన్ 2006లో నివేదిక కేంద్ర ప్రభుత్వం కు అందించి 20 సంవత్సరాలు అవుతున్న అమలుకు నోచుకోలేదు అన్నారు.స్వామినాథన్ కమిషన్ సమగ్ర ఉత్పత్తి ఖర్చు పరిగణంలోకి తీసుకొని పంటల ధరలు నిర్ణయం చేయాలని కేంద్ర ప్రభుత్వం భూమి కౌలు కుటుంబ సభ్యుల శ్రమ పెట్టుబడి పై వడ్డీ మొదలగు అంశాలు ఉత్పత్తి ఖర్చు నుంచి ధరలు నిర్ణయం చేసి స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం ధరలు నిర్ణయం చేస్తామని రైతులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి అమలు చేయనున్న భూ భారతి చట్టం రైతుల సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. జిల్లాలో గతంలో కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలన్నారు.రైతులకు సరఫరా చేసే విత్తనాలు కల్తీ విత్తనాలను అరికట్టాలని,ప్రైవేటు విద్యాసంస్థలు అధిక పీజులను అరికట్టి ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు సోమ సత్యం,ఏదునూరి మదార్, బెల్లి సంపత్, నాయిని శ్రీను, కోడగాని మల్లేష్, బి కుమార్, తోటకూరి శాంతమ్మ, బచ్చు శ్రీలత, కందుల స్వప్న, గడ్డి వెంకటమ్మ, తోటరాజు, జక్కుల శోభన్ బాబు, గోగుల సోమ నరసయ్య, బిక్షపతి, ఐలయ్య, కొనకటి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులకు ఘన సన్మానం

- **ముఖ్య అతిథులుగా పాల్గొన్న హుజురాబాద్ టౌన్ సిఐ టీ కరుణాకర్, టాప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్**



మన ప్రగతి న్యూస్/హుజురాబాద్: హుజురాబాద్ పట్టణంలోని స్థానిక న్యూ కాకతీయ ఉన్నత పాఠశాలలో గ్లోబల్ ఫోటోకాన్ కరాటే దు అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో బెల్ట్ మెరిట్ టెస్టులో కరాటే విద్యార్థులు విజయం సాధించిన సందర్భంగా విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించనైనది ఈ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న హుజురాబాద్ టౌన్ సిఐ టీ కరుణాకర్ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, బెల్ట్ మెరిట్ టెస్టులలో విజయం సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే ను తన వృత్తిగా ఎంచుకొని ఎంతోమంది విద్యార్థుల ను తీర్చిదిద్దుతు వారి భవిష్యత్తుకు మంచి పునాది వేస్తున్న కృషీవలుడు కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ ను మనస్ఫూర్తిగా అభినందించి నారు.కరాటే విద్యార్థులను మానసికంగా పరిపక్వత చెందునట్లు చేయడమే కాకుండా శారీరకంగా దృఢ పరుస్తుందని, అదేవిధంగా కరాటే పిల్లలలో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందిస్తూ వారు సమాజంలోని ఏ సమస్యనైనా ఎదుర్కోవడానికి సంసిద్ధులుగా తీర్చిదిద్దుతుందని అన్నారు.ముఖ్యంగా ఆడపిల్లలు ధైర్యంగా ముందడుగు వేస్తూ తమను తాము రక్షించుకోవడానికి కరాటే దోహదపడుతుందని వారు విశ్వాసాన్ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ గణేష్,అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు ఖలీద్ హుస్సేన్ ,ప్రైవేట్ కాలేజ్ ప్రిన్సిపాల్ పెండ్యాల రాజిరెడ్డి, కరాటే అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ , బత్తుల రాజ్కుమార్, టి.గోపాల్, కరాటే మాస్టర్లు ఎస్కే జానీ,శ్రీనాథ్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూరు పాఠశాలల విద్యార్థుల ఏకరూప దుస్తుల కుట్టు పనులు పూర్తి

- **జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ పరిశీలన**



మన ప్రగతి న్యూస్ /ఏన్కూర్: ఏన్కూరు మండలంలోని పాఠశాలల విద్యార్థుల కోసం ఏకరూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎస్. సత్యనారాయణ శుక్రవారం సందర్శించి, కుట్టు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సకాలంలో నాణ్యమైన దుస్తులను కుట్టిన టైలర్‌ను అభినందించారు. మండలంలోని దాదాపు 90% పాఠశాలలకు సంబంధించిన దుస్తుల కుట్టు పనులు పూర్తయినట్లు ఏన్కూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే. సైదయ్య తెలిపారు. మిగిలిన 10% దుస్తులను ఈ నెలాఖరు వరకు పూర్తి చేసి పాఠశాలలకు అందజేయాలని సత్యనారాయణ ఆదేశించారు. ప్రస్తుతం పూర్తయిన దుస్తులను ఏన్కూరు ప్రాథమిక పాఠశాల, హరిజనవాడ ప్రాథమిక పాఠశాల, ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాల, నాచారం ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాల, గంగుల నాచారం ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రహీం బి,ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, మోతిలాల్, జయ, హథిరాం, గోపి, ఉపాధ్యాయులు బి. వెంకటేశ్వర్లు, సిఆర్పి కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యూటీ పనులను పరిశీలించిన మంత్రి పొంగులేటి



మన ప్రగతి న్యూస్/ ఖమ్మం జిల్లా స్టాపర్ పాలేరు సాగర్ కాలువ వద్ద జరుగుతున్న యూటీ పనులను తెలంగాణ రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచార శాఖల పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరిశీలించారు. మంత్రి గత సెప్టెంబర్ 1న వచ్చిన అకాల వరదలకు పాలేరు లో సాగర్ కాలువకు గండ్లు పడటంతో యూటీ పూర్తిగా కూలిపోయింది. కాగా మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు అధికారులు పనులు వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ఆకస్మాత్తుగా పనుల పరిశీలనకు వచ్చారు.ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి పనులు జరుగుతున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు.పూర్తి వర్షాకాలం వచ్చేసరికి మొత్తం పనులు పూర్తి చేయాలని వచ్చే 15 నుండి 20 రోజుల్లో 24 గంటలు రెండు షిఫ్టు పని జరిగేలా చూడాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అనంతరం పాలేరులో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ, ఎమ్మెల్యే..



మన ప్రగతి న్యూస్/కేసముద్రం : కేసముద్రం మండలం మూల స్తంభం తౌర్య తండా కు చెందిన వాంకుడోత్ లైలా-వీరన్న నాయక్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా మెండుగా ఉండాలని కోరుకున్న మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోత్ కవిత,మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్.. వీరి వెంట బారాస నాయకులు రాంసింగ్ నాయక్, మాజీ ఎంపిటిసి చంద్రు నాయక్, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కొప్పుల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఏరుకొండ శంకర్



మన ప్రగతి న్యూస్/శాయంపేట : మండలంలోని కొప్పులలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఏరుకొండ శంకర్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం గ్రామ ఇంచార్జులు చల్లా చక్రపాణి, పోతు కృష్ణమూర్తి ల ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు ఏరుకొండ శంకర్, ప్రధాన కార్యదర్శులు చాడ రాంరెడ్డి, పిట్టల నరేష్, ఉపాధ్యక్షుడు మామిడి రవి, సహాయ కార్యదర్శి గుండా ప్రవీణ్, కోశాధికారి అలువాల భాస్కర్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ని మరింత బలోపేతం చేస్తానన్నారు.అలాగే గ్రామ అనుబంధ కమిటీ ఎస్సీ, బీసీ, మైనార్టీ, మహిళా విభాగం కమిటీలు వేశారు ఈ కార్యక్రమంలో కళ్లెపు వంశీ, వంగాల తిరుపతి రెడ్డి, వేములపల్లి రవీందర్, సురేష్, కొమురయ్య, శానబోయిన ఆగయ్య, గండి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాల్లో సత్వర సమాచార సేకరణకు వాకి టాకీల సేవలు

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



మనప్రగతి న్యూస్/కాళేశ్వరం: సరస్వతి పుష్కరాల సందర్భంగా లక్షలాది భక్తులు త్రివేణి సంగమం వద్ద పవిత్ర స్నానాలు చేసేందుకు తరలివస్తున్నారు. భద్రత, రవాణా, పారిశుద్ధ్యం వంటి అంశాల్లో సమయానికి స్పందన ఇచ్చేందుకు మరియు విపత్తులను వెంటనే అధిగమించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సాంకేతిక సేవలను వినియోగిస్తున్నారు. ఈ క్రమంలోనే పోలీస్, రెవెన్యూ, వైద్యం, పంచాయతి రాజ్, ఆర్టీసీ, దేవాదాయ, విద్యుత్, డిఆర్డీఓ తదితర శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయాన్ని మెరుగుపరిచేందుకు వాకీ టాకీలు (వైర్‌లెస్ కమ్యూనికేషన్) సేవలను విస్తృతంగా వినియోగిస్తున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మరియు ఎస్పీ కిరణ్ ఖరే ఆధ్వర్యంలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి, ప్రతి ప్రాంతానికి సంబంధించి అధికారులతో నేరుగా కమ్యూనికేషన్ జరిపేలా ఏర్పాట్లు చేశారు. వాకీ టాకీలు ద్వారా బహిరంగ ప్రదేశాల్లో ఏర్పడే అత్యవసర పరిస్థితులను వెంటనే గుర్తించి, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. పుష్కర ఘాట్లు, ట్రాఫిక్ నియంత్రణ ప్రాంతాలు, పార్కింగ్ జోన్లు, ఉచిత వాహన కేంద్రాలు మొదలైన ప్రాంతాల్లో అధికారులకు, సిబ్బందికి వాకీ టాకీలు అందుబాటులో ఉంచి, నిరంతరంగా సమాచారం అందిస్తున్నారు. ఈ సాంకేతిక వినియోగం ద్వారా అప్రమత్తత, వేగవంతమైన స్పందన, సమర్థవంతమైన నిర్వహణ సాధ్యమవుతోందని అధికారులు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



మన ప్రగతి న్యూస్ /ఎల్లారెడ్డి ఎల్లారెడ్డి మున్సిపల్ నాలుగో వార్డ్ లో భాగమైన ఛత్రు నాయక్ తండ అజ్మీర సంతోష్ నాయక్ సోదరి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగం శ్రీనివాస్ మరియు సీనియర్ నాయకులు ఈ సందర్భంగా వారు నూతన వధూవరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారితో పాటు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతోష్ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ గోవింద్ నాయక్ ,సాయిబాబా గౌడ్ బొల్లు, కంచం సిద్దు, మరియు మిత్రులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి : రైతులు సాగు చేసే పంటలకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే డీలర్లపై కఠిన చర్యలు చేపడతామని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలో గల ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, శ్రీ సుధ ఫెర్టిలైజర్స్ దుకాణాలను కలెక్టర్ సందర్శించి విత్తనాల క్రయవిక్రయాల రికార్డులు, కంపెనీల పత్రాలు, విత్తన ప్యాకెట్లపై లేబుల్స్, వ్యాపార లైసెన్స్, కొనుగోళ్ల రిజిస్టర్ లను, స్టాక్ నిల్వలతో కూడిన ధరల పట్టిక బోర్డును పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడారు. రైతులు అధీకృత విత్తన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలను కొనుగోలు చేసిన తర్వాత విధిగా రైతు సంతకంతో కూడిన రసీదును ఇవ్వాలన్నారు. విత్తనాలను అధిక ధరలకు విక్రయించరాదని, అలా చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదే విధంగా దుకాణంలో విత్తనాలు కొనుగోలు చేసిన పలువురు రైతులకు కలెక్టర్ స్వయంగా ఫోన్ చేసి విత్తనాలు ఎక్కడ కొన్నారు? ఎంతకు కొన్నారు? విత్తనాలకు అదనంగా నగదు ఏమైనా చెల్లించారా? ఈ విత్తన రకమే అని ఎలా తెలిసింది? గత సీజన్ లో ఏం వేశారు? రాబడి ఎంత వచ్చింది? బీటీ 3 రకం విత్తనాల అమ్మకాలు ఎక్కడైనా జరుగుతున్నాయా? అలాంటి వాటిని కొనుగోలు చేశారా? వంటి వివరాలను అడిగారు. రైతులు మాట్లాడుతూ ఆగ్రోస్, శ్రీ సుధ దుకాణాల్లో కొనుగోలు చేశామని, నాలుగు, ఐదు రకాల విత్తనాలు తీసుకున్నామని, మొత్తం రూ. 900, రూ. 1150కు కొనుగోలు చేశామని, పక్క రైతులు వాడారని, దిగుబడి బాగా వచ్చిందని, అందుకే ఆ రకమే కొనుగోలు చేశామని, గత సీజన్ లో కూడా రాబడి అధికంగా వచ్చిందని, అదనంగా నగదు అసలు చెల్లించలేదని, బీటీ 3 రకం విత్తనాలు ఎక్కడా కూడా లేవని రైతులు కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ బీటీ 3 విత్తనాలు ఎక్కడా కూడా ఉపయోగించడానికి వీల్లేదని, అవి ఇంకా ప్రభుత్వ ఆమోదం పొందలేదని రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి రైతు వారి గ్రామాల్లోని రైతులకు కూడా ఈ విషయాన్ని తెలియజేయాలని కోరారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ నాగేశ్వరచారి,మండల వ్యవసాయ అధికారి శరత్ చంద్ర, ఆర్ ఐ రాకేష్ తదితరులు ఉన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే పి.డి యాక్ట్ తప్పదు

- విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి.
- గుర్తింపు పొందిన కంపెనీ ప్యాకింగ్, లేబుల్ తనిఖీ చేసుకోవాలి.
- విడి విత్తనాలతో అధిక ప్రమాదం.
- గ్రామాల్లోకి వచ్చి విడి విత్తనాలు అమ్మే వ్యాపారులను, మధ్యవర్తులను నమ్మవద్దు.
- గుర్తింపు పొందిన విత్తన దుకాణాలు, వ్యాపారుల నుండి విత్తనాల కొనుగోలు చేయడం మేలు.
- రైతులకు నాణ్యమైన వితానాలు అందించడం విత్తన సంస్తల, డీలర్ల బాధ్యత.
- కె. నరసింహ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా



మన ప్రగతి న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోవద్దు, వ్యవసాయ పనులు ప్రారంభించడానికి రైతులు సిద్ధమౌతున్నారు, అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలి, నకిలీ విత్తనాలు గుర్తించి సీజ్ చేయాలి, నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో ఒక్క రైతు కూడా నష్టపోవద్దు అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఒక ప్రకటనలో కోరారు, సంభందిత అధికారులు అందరూ సమన్వయంగా పని చేసి రైతులకు నకిలీ వితనాలు సరఫరా జరగకుండా చూడాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాల నిర్మూలనకు అధికారులకు స్పస్తమైన ఆదేశాలు జారీ చేయడం జరిగినది. ఆరుగాలం కష్టపడే రైతు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా విత్తన సంస్థలు, డీలర్లు, వ్యాపారులపై పై ఉన్నది, విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి అన్నారు. రైతులకు, వ్యవసాయానికి నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తాము, పిడి యాక్ట్ తప్పదు, షీట్స్ నమోదు చేస్తాం అని హెచ్చరించారు. సూర్యాపేట జిల్లా ఆంధ్రా ప్రాంతానికి ముఖ్య సరిహద్దుగా ఉన్నది ఇక్కడ నకిలీ విత్తనాలు ఎక్కువగా సరఫరా అయ్యే అవకాశం ఉన్నది, ముందస్తు తనిఖీలు, రైతులకు అవగాహన కల్పించడం, డీలర్స్ కు అవగాహన కల్పించడం, సరిహద్దు లలో పటిష్టమైన నిఘా తో నకిలీ విత్తనాలు నివారించాలి అని ఎస్పీ అన్నారు. రైతులతో సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలి, గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్న వాళ్ల పై నిఘా ఉంచాలి అని ఆదేశించారు. రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి అని ఎస్పీ విజ్ఞప్తి చేసినారు నాణ్యమైన కంపెనీ విత్తనాలు ఎంచుకోవాలి, లేబుళ్లు, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దు అని కోరినారు, తక్కువ ధరకు వస్తున్నాయని గ్రామాల్లోకి వచ్చే మద్యవర్తుల వద్ద విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దు, ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్స్ నుండి విత్తనాలు కొనుగోలు చేస్తే మంచిది అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాల లనుండి ఎక్కువ మొత్తంలో విత్తనాలు కొనుగోలు చేసే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని కోరినారు. నకిలీ విత్తనాల గురించి, అనుమానిత బ్రోకర్లు, డీలర్ల గురించి పోలీసు వాళ్లకి, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి అని కోరినారు.

# సైనిక్ ప్రవేశాలలో అర్హత సాధించిన చెవుల రఘునాథ్

- అభినందించిన గాయత్రి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు గునుకుల ఈశ్వర్ రావు



మన ప్రగతి న్యూస్/ ఖమ్మం జిల్లా స్టాఫర్ దేశవ్యాప్తంగా ఏప్రిల్ 5వ తారీఖున నిర్వహించిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మున్సిపాలిటీ కేంద్రంలో అంబేద్కర్ నగర్ కి చెందిన చెవుల నరేష్ (శివుడు)- భూలక్ష్మి దంపతుల కుమారుడు చెవుల రఘునాథ్ కు ఆల్ ఇండియా సైనిక్ ప్రవేశ పరీక్షలో 154 మార్కులు సాధించి, విజయనగరం కోరుకొండ ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ కు అర్హత పరీక్షకు ఎంపిక అయినందుకు, గాయత్రి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు గునుకుల ఈశ్వరరావు విద్యార్థికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. తమ కుమారుడు అర్హత సాధించడం పట్ల కోచింగ్ సెంటర్ నిర్వాహకులకు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలియజేశారు. సైనిక్ స్కూల్ ఫలితాల్లో అర్హత పరీక్షకి అర్హత సాధించడంతో మండల ప్రజలు, స్థానిక అంబేద్కర్ వాసులు అభినందనలు తెలిపారు.

# ఉపాధ్యాయులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

- మండల స్థాయి ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన ఏ.ఎం.వో . సుజన్ తేజ



మన ప్రగతి న్యూస్/సంగెం జడ్పిహెచ్ఎస్ సంగెం పాఠశాలలో జరుగుతున్న ఐదు రోజుల మండల స్థాయి ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా అధికారి ఎఎంఓ సుజన్ తేజ సందర్శించడం జరిగింది .శిక్షణ శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని రాబోయే విద్యా సంవత్సరానికి గాను ప్రతి పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచుకోవాలని అలాగే ఉపాధ్యాయులు వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యను అందించాలన్నారు ఉపాధ్యాయులు తదనుకున్నంగా శిక్షణ పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ మరియు కోర్సు డైరెక్టర్ జి .రాము , మండల రిసోర్స్ పర్సన్లు బి.రాయపురెడ్డి,టి.ఏకాంబరం, రాములు,ఎస్.భావన,ఎన్.సాంబమూర్తి,వి .శివప్రసాద్, కే.శ్రీనివాస్,ఎస్. శ్రీనివాస్ లు మరియు ఎం.ఆర్సి. సిబ్బంది పాల్గొన్నారు.

# పలు వివాహ శుభకార్యాలకు హాజరైన సమ్మి గౌడ్ చిలువేరు





మన ప్రగతి న్యూస్/కేసముద్రం: కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన మాందాటి కళావతి-వెంకట్రెడ్డిల కుమార్తె మనీషా రెడ్డి వివాహం పెళ్లి కుమారుడు రాఘవేంద్ర రెడ్డి వివాహానికి హాజరై, అదేవిధంగా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన శారద-నాగేశ్వరరావు ల కుమారుడు సాయి కిరణ్ వివాహం పెళ్లి కుమార్తె మౌనికతో కేసముద్రం మున్సిపాలిటీ హరిహర గార్డెన్ లో జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకలకు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్,కొండేటి కళాధర్,వివో ఏలు తీగల సునీత,మేడి లక్ష్మి,లావణ్య,మాందాటి యాకూబ్ రెడ్డి,మనోజ్ కుమార్, సాయి,తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ కల్యాణ మండపం అభివృద్ధికి భారీగా నిధులు

- శ్మశాన వాటికలకు మహార్ధశ
- గాంధీనగర్ శ్మశానవాటిక అభివృద్ధికి రూ.87 లక్షల నిధులు
- శాంతినగర్ శ్మశానవాటిక అభివృద్ధి పనులకు రూ.90 లక్షల నిధులు
- నిధుల మంజూరు పత్రాలను అందచేసిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి



మన ప్రగతి న్యూస్/ కాప్రా ప్రతినిధి ఉప్పల్ గాంధీనగర్ లోని రాజీవ్ కల్యాణ మండపం బ్యాలెన్స్ పనులను చేపట్టేందుకు రూ.85 లక్షల నిధులను మంజూరు చేయించినట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. దీంతో పాటు ఉప్పల్ డివిజన్‌లోని శ్మశానాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ అభివృద్ధికి కావాల్సిన నిధులను తెప్పిస్తూ పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్ లోని గాంధీనగర్ శ్మశానవాటిక అభివృద్ధి, మరమ్మతు పనులకు రూ.87 లక్షలు, శాంతినగర్ శ్మశానవాటిక అభివృద్ధి, మరమ్మతు పనులకు రూ.90 లక్షల నిధుల మంజూరు అయ్యాయి. శుక్రవారం శాంతి నగర్ ,ఇందిర నగర్, గాంధీ నగర్ కాలనీ వాసులకు మంజూరు పత్రాలను రజితాపరమేశ్వర్ రెడ్డి అంద చేశారు. ఈ నిధులతో వెయిటింగ్ హాల్, ప్రహారీగోడ నిర్మాణాలు, ఇతర మైనర్ మరమ్మతులను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా రజితాపరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాకారం లక్ష్మణ్, ఏసురి యాదగిరి,లింగంపల్లి రామకృష్ణ, తిక్కా ప్రకాష్, బోనగిరి దాస్, మండల తిరుపతి, మద్దురి కుమార్, తోకటి నర్సింహా, గంజాయి మహేష్, బాకారం మల్లుకార్జున్, ఒక్కసు నరేందర్, గుండె పూనెందర్, మండల నాగరాజు, కుందనపెల్లి రాజు, ఏసురి సురేష్, కొక్కొండ యాదగిరి, అల్వాలా భాస్కర్, జనగాం రామకృష్ణ, కొక్కొండ నర్సింగరావు, తుప్రాన్ చెంద్ర మౌళి, ఎడ్ల చెందర్, వినోద్, అనిత, రేణుక, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై విత్తనాలు ఆరబెడితే కఠిన చర్యలు తప్పవు



మన ప్రగతి న్యూస్ / వీణవంక వీణవంక జమ్మికుంట నుండి కరీంనగర్ వెళ్ళు ప్రధాన రహదారి పై నర్సింగాపూర్, వల్భాపూర్ గ్రామాల రైతులు, రోడ్డు పై వేసిన ఎండు విత్తనాలు, మొక్క జొన్న బెండులు, శుక్రవారం రోజు తొల గించడం జరిగింది.రోడ్డు ఇరు వైపు ల ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని ట్రైనీ ఎస్సై సాయి కృష్ణ చొరవ చేసుకొని బ్లేడ్ ట్రాక్టర్‌తో శుభ్రం చేయడం జరిగింది. ట్రైనీ ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగే పనులు చేస్తే చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకోబడతాయని అన్నారు. మీలో ఎవరికైనా రోడ్లపై ధాన్యం ఆరబోసినట్టు కనిపిస్తే మాకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు . వాహనదారులు వర్షాలు పడుతున్న క్రమంలో జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు.

# నకిలీ విత్తనాలను విక్రయిస్తే లైసెన్స్ రద్దు

- రైతులను మోసగిస్తే చర్యలు తప్పవు



మన ప్రగతి న్యూస్/ వీణవంక వీణవంక మండలం లోని విత్తనాలు, ఎరువుల దుకాణాదారులు, వ్యవసాయ అధికారులతో ట్రైనీ ఎస్ ఐ సాయి కృష్ణ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే వారిపై చట్టరత్యా చర్యలు తీసుకుంటామన్నారు. గుర్తు తెలియని వ్యక్తులకు పురుగుల మందులు, కీటకనాశకాల అమ్మకాలు చేయవద్దు. విక్రయించే సమయంలో, రైతుల ఆధార్, పాస్‌బుక్ , ఫోన్ నంబర్ తీసుకొని రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలి. లాట్ నంబర్, పీసీ నంబర్ సరిగా ఉండేలా జాగ్రత్త వహించాలి . సరైన లైసెన్సు ఉన్నవారే అమ్మకాలు నిర్వహించాలి. తనిఖీ సమయంలో పట్టుబడినట్లైతే దుకాణా దారుని సర్టిఫికెట్ దుకాణం సీజ్ చేయబడుతుంది. ప్రభుత్వ నియమ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో గణేష్, ఎరువుల దుకాణా దారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా



మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వే ప్రక్రియను త్వరగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని బమ్మెర గ్రామంలో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ పర్యవేక్షించారు. సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల క్షేత్రస్థాయి ధ్రువీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, పక్కా సమాచారం సేకరించాలని, అర్హులను పారదర్శకంగా గుర్తించాలన్నారు. వారి వివరాలను ఆన్లైన్ లో తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహసీల్దార్ నాగేశ్వర చారి, ఎంపిడిఓ రాములు, ఆర్ఐ రాకేష్ ఉన్నారు.

మన ప్రగతి
RNI-TEL/2014/56375
తెలుగు జాతీయ దిన పత్రిక
శనివారం
24.05.2025

# మల్టీస్పోర్ట్స్ కాంప్లెక్స్ చివరిదశ డిజైన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి



మన ప్రగతి న్యూస్/ కాప్రా ప్రతినిధి

మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ లోని బండబావి ప్రాంతం శుక్రవారం సందర్శించి మల్టీస్పోర్ట్స్ కాంప్లెక్స్ చివరిదశ డిజైన్ ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి పరిశీలించిన ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బండబావి ప్రాంతంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి కావలసినటువంటి డిజైన్ ప్రణాళిక రావడంతో సంతోషం వ్యక్తం చేస్తూ డిజైన్ ను పరిశీలించి, త్వరలోనే ఈ యొక్క పనులు మొదలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ ని కోరడం జరిగింది. అనంతరం డివిజన్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ బండబావి ప్రాంతంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించి కృషి చేస్తున్న మరియు సహకరిస్తున్న జిహెచ్ఎంసి కమిషనర్ కి, ఎమ్మెల్యే కి, జోనల్ కమిషనర్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. త్వరలోనే ప్రణాళిక ప్రకారం పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, యుబిడి డైరెక్టర్ అన్నపూర్ణ, ఏఈ లింగారావు, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, శ్రీనివాస్, డిజైన్ కన్సల్టెన్సీ ప్రతినిధులు మరియు మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి, కరిపే ప్రవీణ్ వంజారి, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెం బాలరాజు, సాయి కుమార్, నిసార్ అహ్మద్ గోరి, వేణు గౌడ్, వాసు చారి, మధు ముదిరాజ్, దండెం నరేందర్, నరసింహ గౌడ్, సంజయ్ నాయక్, శ్యామ్ సుందర్ పాత్రో తదితరులు పాల్గొన్నారు

# మోడీ పాలనలో పెట్టుబడిదారులకు రాయితీలు,పేదలకు భారాలు

- ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈ నెల 30న కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ



మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు:-కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వము అధికారం చేపట్టిన నాటి నుండి పెట్టుబడిదారులకు,కార్పొరేట్ శక్తులకు రాయితీలు కలిపిస్తూ పేదలకు మాత్రం భారాలు మోపుతున్నారని గ్రామీణ పేదలకు బువ్వ పెడుతున్న ఉపాధి హామీ చట్టాన్ని కూడా ఎత్తివేయాలని కుట్రలు చేస్తున్నారని ఈ కుట్రలకు వ్యతిరేకంగా ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు.శుక్రవారం రోజున తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గొల్లనకొండ గ్రామంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి కార్మిక సమస్యలను తెలుసుకొని అనంతరం వారి ఉద్దేశించి నర్సింహ మాట్లాడుతూ మోడీ 11 సంవత్సరాల పాలనలో ప్రజలపైన భారాలు మోపడం తప్ప వారికి చేసింది ఏమీ లేదని విమర్శించారు.దేశవ్యాప్త పోరాట ఫలితం 2005లో వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి అనేక రకాలైన కొర్రీలు పెడుతూ కొత్త కొత్త జీవోలు తీసుకొచ్చి చట్టాన్ని ఎత్తివేయాలనే కుట్ర చేస్తున్నారని విమర్శించారు.కూలీలకు రోజు కూలీ 600 ఇవ్వమంటే 307 రూపాయలు నిర్ణయించ 150 వందల నుంచి 200 రూపాయలు ఇవ్వడం ఏమిటి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి 6 కోట్ల పని దినాలు అవసరం ఉంటే 3 కోట్ల పని దినాలను కల్పించడమేమిటి అని కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని నర్సింహ ప్రశ్నించారు. చట్టంలో కార్మికులు తాగడానికి నీళ్లు,నీడ కోసం టెంటు,మెడికల్ కిట్టు లాంటి మౌలిక సౌకర్యాలు ఉంటే వాటిని అమలు చేయడం లేదని ఆవేదన వెలిబుచ్చారు.ఇప్పటికైనా ప్రభుత్వాలు రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేసి కొత్త జాబ్ కార్డులు ఇచ్చి నూతన పనిముట్లు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇచ్చి పర్మినెంట్ చేసి జీతాలు పెంచాలని,ప్రమాదంలో గాయపడిన కార్మికులకు ఉచిత వైద్యం అందించాలని,చనిపోతే 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని,సంవత్సరానికి 200 వందల రోజుల పని దినాలు కల్పించి రోజు కూలీ 600 ఇవ్వాలని కోరారు.వీటి సాధన కోసం 30వ తేదీన నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు వందలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్,మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ,సంఘం నాయకులు మధ్యపురం ఉప్పలయ్య ఫీల్డ్ అసిస్టెంట్ గంధమల్ల రామచంద్రం,ఉపాధి హామీ కార్మికులు సందపెల్లి అండాలు, ఆనందం,గుర్రం లావణ్య,గంధమల్ల మహేశ్వరి, మౌనిక,బాకీ మమత,బోడ యాదగిరి, బలంతుల చంద్రయ్య, కల్యూరి సుజాత,కాస ఎల్లమ్మ, గంధమల్ల ఆదాం,కవిత,బొవనగిరి కుమార్, కళ్యాణి, బోడ అంజయ్య,లక్ష్మి,బాకీ ప్రేమలత,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ



మన ప్రగతి న్యూస్/ ఖమ్మం జిల్లా స్టాపర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ నిర్మాణం లో భాగంగా పెనుబల్లి మండలం లోని అన్ని గ్రామాల వారీగా మొత్తం 599 మంది పేద కుటుంబ లబ్ధిదారులకు శుక్రవారం పెనుబల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ప్రజలు 10 సంవత్సరాలు నిరీక్షణ తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం పేదవాడి ఇంటి కల నెరవేర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో, సత్తుపల్లి నియోజకవర్గంలో ఈరోజు ఇందిరమ్మ ఇల్లుగృహ నిర్మాణం చేసుకోవటానికి మనందరం ఒక పండగ లాగా, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు ఇందిరమ్మ పట్టాలు తీసుకుంటున్నాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రమే పేద కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని తెలిపారు. దళిత నియోజకవర్గమైన మన సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర మంత్రి బట్టి విక్రమార్క కి, తుమ్మల నాగేశ్వరరావు కి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆర్డీవో, ఎంపీడీఓ, తహసీల్దార్, హౌసింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణంలో మొదటినుండి చేపట్టవలసిన ప్రతి అంశాన్ని లబ్ధిదారులకు పూర్తిగా వివరించారు. పెనుబల్లి మండలంలో మొత్తం 599 ఇందిరమ్మ ఇల్లు చేపడుతున్నామని, పెనుబల్లి మండలం లో పైలెట్ ప్రాజెక్టు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం జరుగుతున్న వారికి మొదటి విడత లక్ష రూపాయలు అందరి అకౌంట్లో రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు జమ చేసిందని వివరాలతో తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఇందిరమ్మ ఇల్లు ప్రక్రియలో సత్తుపల్లి నియోజకవర్గం అగ్రగ్రామీగా ఉందని తెలియజేసిన ప్రభుత్వ అధికారులు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథం, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, కిసర శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, పంచాయతీ సెక్రెటరీ, ప్రభుత్వ అధికారులు, ఎస్సై నాయకులు పాల్గొన్నారు

# నూతన వధూవరులకు సమ్మి గౌడ్,వీరు నాయక్‌ల ఆశీర్వాదం



మన ప్రగతి న్యూస్/కేసముద్రం:

కేసముద్రం మండలం బిచ్చానాయక్ తండా కి చెందిన బానోత్ పద్మ-భాష ల కుమార్తె రీతిక వివాహం పెళ్లి కుమారుడు ఈశ్వర్ తో జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకకు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్ లు హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్,వెంకన్న,కొండేటి కళాధర్,వాంకుడోత్ రాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా వాటర్ ప్లాంట్‌ను మరమత్తు చేసి గ్రామ ప్రజలకు అందివ్వాలి




మన ప్రగతి న్యూస్ /రామన్నపేట:

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో గ్రామ పంచాయంతి పరిధి ఎడో వార్డులో ఉన్న మంచినీటి ప్లాంటును మారామత్తు చేయించి ప్రజలకు అందుబాటులోకి తక్షణమే తేవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బల్గురు అంజయ్య ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. సిపిఎం సిరిపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ యాకుబ్ నాయక్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం మాట్లాడుతూ గ్రామ ప్రజల ప్రయోజనార్థం హెచ్.పి.సి.ఎల్ కంపెనీ సహకారంతో నిర్మించిన వాటర్ ప్లాంట్ గత రెండు సంవత్సరాలుగా చెడిపోయి నిరూపయోగంగా మారడంతో ఏడవ వార్డు పరిసర ప్రాంత ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి నీటిని కొనుక్కొని తాగాల్సిన దుస్థితి ఏర్పడింది.వృద్దులు, వికలాంగులు దూరం వెళ్లి నీరు తెచ్చుకునే పరిస్థితి లేక ఉప్పు నీటినే తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని వెంటనే పంచాయతీ రాజ్ నుండి నిధులు విడుదల చేసి వాటర్ ప్లాంట్ ను మారామత్తు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, నాయకులు దోమలపల్లి నర్సింహా,మోటే స్వామీ, షరీఫ్, మిర్యాల నర్సింహా, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరసమైన ధరలకు విత్తనములు పురుగుమందులు అమ్మాలి: మాజీ ఎమ్మెల్యే సండ్ర



మన ప్రగతి న్యూస్/ తల్లాడ

మండల కేంద్రంలో కేశవాపురం, మాజీ సర్పంచ్ అశోక్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సిద్ధి వినాయక ట్రేడర్స్ షాపు, ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ సరియైన ధరలకు నాణ్యమైన విత్తనములను,ఎరువులు మరియు పురుగుమందులను ప్రజలకు సరఫరా చేయాలని మీ యొక్క వ్యాపారం దిన దినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో తల్లాడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డం వీర మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ,ప్రధాన కార్యదర్శి వెంకట్ లాల్, కేతినేని చలపతిరావు, బద్దం కోటిరెడ్డి, జి.వి.ఆర్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వరుణుడి దెబ్బకు భానుడు పరార్



మన ప్రగతి న్యూస్/ నాగార్జున సాగర్ ప్రతినిధి

నాగార్జున సాగర్ ప్రజలు గత రెండు నెలలుగా ఎండ వేడిమి తీవ్రతను భరించినందుకో ఏమో వాతావరణంలో అనూహ్యంగా మార్పులు చోటు చేసుకుని గత రెండు రోజుల నుండి భారి వర్షాలతో అర్ధరాత్రి పూట ఎడతెరిపిలేకుండా వర్షాలు పడటంతో కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే ప్రజలు ఎండ వేడిమిని తట్టుకోలేక విలవిల లాడుతున్న సమయంలో ఉపశమనం కోసం అన్నట్లుగా వాతావరణంలో ఒక్క సారిగా మారిపోయి ఆకాశంలో హఠాత్తుగా పెనుమార్పులు సంబవించి ఉరుముల,మెరుపులతో కూడిన భారి వర్షాలు అర్ధరాత్రి పూటా పడుతుండటంతో పిడుగులు పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి, ఈ భారీ వర్షాలతో ఎండ వేడిమితో ఉన్న భూమాత ఒక్క సారిగా చల్లబడటమే కాకుండా రోడ్లన్ని వాన నీటితో నిండి, విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడి ప్రజలకు ఇబ్బం ది పడటం జరిగుతుంది, వర్షం పడినప్పుడల్లా సుమారుగా 4 సెంటి మీటర్ల వరకు వర్షపాతం నమోదు అవుతుందని ఒక అంచనా ఏది ఏమైనప్పటికీ ఎండ తీవ్రతను నుంచి వరుణుడు దెబ్బ కు భానుడు పరార్ అని ప్రజలు ఆనంద పడుతున్నారు.

# మహిళల నాయకత్వాన్ని బలోపేతం చేయాలి

- మల్లీశ్వరి వీలీడ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్




మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట:-మహిళలు అన్ని రంగాలలో ముందుకెళ్లేందుకు గాను నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు వీలీడ్ ప్రోగ్రామ్ ద్వారా కృషి చేస్తున్నామని వీలీడ్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మల్లీశ్వరి అన్నారు.శుక్రవారం రోజున బోస్కో సేవా కేంద్ర యాత్ర సంస్థల సంయుక్త నిర్వహణలో మహిళల జీవనశైలి - ఆరోగ్యం,పరిశుభ్రత పై యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మల్లీశ్వరి మాట్లాడుతూ మహిళలు ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో చాలా అవగాహన కలిగిఉండాలని ఇందుకోసం బోస్కో సేవా కేంద్రం,యాత్ర సంస్థల ద్వారా ఈ మండలంలో పనికేబిస్తున్నామని అన్నారు.మహిళలు ముఖ్యంగా స్థానిక ఆశా మరియు అంగన్వాడీ సిబ్బంది సేవలు సద్వినియోగం చేసుకోవాలని గర్భిణీ స్త్రీలు,బాలింతలు సరైన పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు.యాత్ర సంస్థ డైరెక్టర్ సురుపంగ శివలింగం మాట్లాడుతూ మహిళా సమగ్ర సాధికారత కోసం అందరుకలిసిరావాలని సామాజిక,ఆర్థిక మరియు రాజకీయ రంగాలలో సైతం సమానవాట కోసం కృషి జరగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.మంజుల,మాధవి,శ్రీలత,శోభ లతో పాటు సుమారు డెబ్భై ఐదు మంది మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు



మన ప్రగతి న్యూస్ /రామన్నపేట:

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామన్నపేట వలిగొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సీరిగిరెడ్డి మల్లారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పున్న రమేష్,జీనుకాల ప్రభాకర్, నాయకులు సైదులు యాదవ్,గంపల రామచంద్రారెడ్డి, అయ్యారపు నర్సిరెడ్డి,గురిజాల అంజిరెడ్డి,ఎండి రేహాన్, అక్రమ్,సాగర్లో సైదులు యాదవ్, నాసర్,కుమార్సుధాకర్,వెంకటేశం,జిఎస్ యాదవ్,కొత్త పెల్లి అబ్రహం కుమార్, రిజ్వాన్, ప్రవీణ్, సాయిలు, శివ, వెంకటేశం, అమర్, వెంకటరమణారెడ్డి, శేఖర్,ప్రసాద్, శంకరయ్య, ప్రసాదె, సాయి,రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాయితీపై జీలుగు విత్తనాలు విక్రయానికి సిద్ధం

నర్సింహులపేట, మే. 23, మన ప్రగతి

మండలకేంద్రం లోని ఆగ్రో రైతు సేవ కేంద్రం, మరియు ఆగ్రో సేవ కేంద్రం, జయపురం నందు సబ్సిడీపై జీలుగు విత్తనాలు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయని న్నాయని మండల వ్యవసాయ అధికారి గంధం వినయ్ కుమార్ తెలిపారు. 30 కేజీల బస్తా రూపాయలు 2137/-. ఒక బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుందని అన్నారు. జీలుగు విత్తనాలు కావలసిన రైతులు ఆధార్ కార్డు జిరాక్స్ మరియు పట్టా దారు పాస్ పుస్తకం జిరాక్స్ లతో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులును సంప్రదించగలరని అన్నారు. మన మండలంలో అగ్రో రైతు సేవా కేంద్రం, జయపురం మరియు ఆగ్రో రైతు సేవా కేంద్రం, నర్సింహులపేట నందు మాత్రమే సబ్సిడీ పై జిలుగు విత్తనాలు లభిస్తాయని అన్నారు.

# బీబీనగర్ బ్రిడ్జి పైనుంచి కారు బోల్తా



మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ బ్రిడ్జిపై నుంచి కారు బోల్తా పడడంతో నలుగురికి తీవ్రగాయాలైన ఘటన బీబీనగర్ లో జరిగింది.స్థానికుల తెలిపిన వివరాలప్రకారం...వరంగల్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆల్టో కారు అదుపుతప్పి బ్రిడ్జి పైనుంచి బోల్తా పడింది..నలుగురికి తీవ్ర గాయలుకాగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది.క్షతగాత్రులను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# కాప్రా చెరువును సుందరీకరణగా తీర్చిదిద్దుతాం

- జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటేల్



మన ప్రగతి న్యూస్/కాప్రా ప్రతినిధి

ఎల్.బి నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటేల్, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి తో కలిసి శుక్రవారం కాప్రా చెరువును సందర్శించారు. చెరువు సుందరీ కర్ణ, సంరక్షణ మరియు మౌలిక వసతుల అభివృద్ధి కోసం సందర్శించడం జరిగింది. సందర్భంగా చెరువులో కలుషిత జలాలు ప్రవేశించకుండా ఉండే విధంగా నిర్మాణంలో ఉన్న మూడు స్టార్మ్ వాటర్ డ్రెయిన్‌ల పనులను పరిశీలించారు. ఇవి పూర్తయిన తరువాత వర్షపు నీరు మాత్రమే చెరువులోకి చేరుతుంది. దీని ద్వారా నీటి నాణ్యత మెరుగుపడడంతో పాటు పర్యావరణ సమతుల్యత కాపాడేందుకు కృషి చేస్తామన్నారు. జోనల్ కమిషనర్ పటేల్, చెరువులో ఉన్న నడక మార్గం మరమ్మత్తులు, వీధి దీపాల ఏర్పాటు, ఆకుపచ్చ కార్యక్రమాలను వేగంగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ విభాగాధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన అనుభూతి కలిగేలా, చెరువు పరిసరాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రాబోయే వర్షాకాలంలో నీటి ప్రవాహ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు, స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ ప్రోగ్రామ్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భనలో కాప్రా ఎమ్మార్వో సుచరిత, మల్కాజిగిరి మరియు కాప్రా మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్లు, ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఈఈ), అసిస్టెంట్ ఇంజినీర్లు (ఏఈ), అర్బన్ బయోడైవర్సిటీ మేనేజర్ మరియు ఇరిగేషన్ విభాగానికి చెందిన ఏఈ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన. మాజీ జెడ్పిటిసి వంశీధర్ రెడ్డి.




మన ప్రగతి న్యూస్/లింగాల గణపురం.

లింగాల గణపురం మండలంలోని నాగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకులు వేముల హరీష్ సంగీత వివాహం జనగామ జిల్లా కేంద్రంలోని ఎన్ ఎమ్ ఆర్ గార్డెన్ నందు జరగగా మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ జిల్లా నాయకులు గుడి వంశీధర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరు శివకుమార్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కీసర దిలీప్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ నీలం మోహన్ నాగారం మాజీ సర్పంచ్ బొట్ల భాస్కర్ జిల్లా కార్యదర్శి దామెర నాగరాజు మండల పార్టీ నాయకులు చీటకూరు సంపత్ దండు బోట్ల లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఫర్టిలైజర్ పవనపుత్ర షాప్ ప్రారంభం





- అందుబాటులో ఉన్న పవనపుత్ర ఫర్టిలైజర్ షాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి....
- కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

మన ప్రగతి న్యూస్/ ఇనుగుర్తి:

రైతులందరికీ అందుబాటులో ఉన్న పవనపుత్ర ఫర్టిలైజర్ షాపును వినియోగం చేసుకోవాలని కేసముద్రం ఏఎంసీ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. ఇనుగుర్తి మండల కేంద్రంలో చిన్న బస్టాండ్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన సీడ్స్, పురుగు మందులు మరియు ఎరువుల పవనపుత్ర ఆగ్రో ఏజెన్సీస్ షాపును కేసముద్రం ఏఎంసి చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ భూక్య మహేందర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమాని వల్లంల మురళి మాట్లాడుతూ పేరుగాంచిన పురుగుమందుల కంపెనీల లో 10సంవత్సరాల సుదీర్ఘ అనుభవంతో వివిధ ప్రాంతాలలోనీ రైతులకు అధిక దిగుబడులను ఇచ్చే సల హాలు, సూచనలు ఇస్తూ పంట దిగుబడికి ప్రోత్సహిస్తూ..అనేకమంది రైతన్నల సలహాలతో ఇనుగుర్తి మండలంలోని అన్నదాతలు దూరప్రాంతాలకు వెళ్ళనవసరం లేకుండా అన్ని రకాల మల్టీ నేషనల్ కంపనీల సీడ్స్, పురుగుమందులు,ఎరువులతో షాప్ నీ ఏర్పాటు చేయడం జరిగింది.అదేవిధంగా నూతన షాప్ ఓపెనింగ్ సందర్భంగా రైతులకు ఉపయోగపడే విధంగా బంపర్ఆఫర్ ను ప్రకటిస్తూ సీడ్స్ 5000/- పైన కొనుగోలు చేసినవారి పేర్లు లక్కీ డ్రా తీయడం జరుగుతుందని దీనిలో మొదటి బహుమతి గా :- 3500/- విలువగల డబుల్ మోటర్ బ్యాటరీ స్ప్రేయర్, రెండవ బహుమతి 2000/- విలువగల తాడిపత్రి, మూడవ బహుమతిగా 1500/- విలువ గల తాడిపత్రి , జూన్ 20వ తారీఖునా డ్రా తీయబడును, ఈ కార్యక్రమంలో ఏఈఓ భాస్కర్ , మండల అధ్యక్షుడు కురెళ్లి సతీష్ , గ్రామ పార్టీ అధ్యక్షులుగంజి రాజేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి, చిన్నాల కట్టయ్య, ఏం సి డైరెక్టర్ కొట్టం రాము, రైతులు తోట రవి, జడల సదానందం, అశోక్ రెడ్డి, నూకల యాకన్న, పెరుమండ్లశంకర్, ఇస్లావాత్ చంద్,మాహంకలి రాము ,సుధీర్, కోలిపాక నారాయణ, పరుపాటి రాములు, యాకన్న ,కొంత ప్రభాకర్, పరుపాటిదేవేందర్, యాకుబ్ రెడ్డి, బేతమల చంద్రయ్య, గాద్దులరాజాలు,రజిని, భూక్య వెంకన్న, ప్రశాంత్, కొంతం రాములు, అల్లప్ రాములు, జాటోత్ శీను, వల్లంలఅనిల్ , మనోజ్ ,దేశబోయిన రాజు, చిన్నల ప్రశాంత్ , రఘు, తదితరులు పాల్గొన్నారు

# మద్దిశెట్టికి పంజాబ్ నుండి జాతీయ కార్యవర్గ సమావేశ ఆహ్వానం

మన ప్రగతి న్యూస్/ ఖమ్మం జిల్లా స్టాపర్



ఎన్డీఏ కూటమి ఎన్సీపీ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన పంజాబ్ రాష్ట్రంలో జరిగే జాతీయ కార్యవర్గ సమావేశానికి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ దాదా, పార్లిమెంటరీ ఉమెన్స్ ఎంపవర్మెంట్ కమిటీ సభ్యులు , ఎంపీ సునైత్ర పవార్, ఎన్సీపీ పార్టీ యూత్ జాతీయ అధ్యక్షులు ధీరజ్ శర్మ, నేషనల్ జనరల్ సెక్రటరీ యశ్ పవార్, కొందరు ప్రముఖులు హాజరు కానున్నట్లు, ఎన్డీఏ కూటమి ఎన్సీపీ పార్టీ తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు తెలిపారు. ప్రత్యేక ఆహ్వానాన్ని పంపిన మహారాష్ట్ర డిప్యూటీ సిఎం అజిత్ దాదాకి మద్దిశెట్టి సామేలు ధన్యవాదాలు తెలిపారు.

# ఏకలవ్య మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ ప్రవేశాల దరఖాస్తుగడువుముగింపు

మన ప్రగతి న్యూస్/ కొత్తగూడ



మహబూబాబాద్ డివిజన్ లోని ( ఏకలవ్య గురుకుల మోడల్ రెసిడెన్సీయల్ స్కూల్ )కొత్తగూడ నందు ఇంటర్మీడియట్ ప్రవేశాల దరఖాస్తు గడువు నేటితో ముగియనున్నదని కొత్తగూడ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ అజయ్ సింగ్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో బైపీసీ ఎంపీసీ సీఈసీ ల ప్రవేశాల కొరకు అర్హత గల విద్యార్థులు మే 24 న నేటితో దరఖాస్తు ముగుస్తున్నందున విద్యార్థులు గమనించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం



- మందుముల పరమేశ్వర్‌రెడ్డి

మన ప్రగతి న్యూస్/ కాప్రా ప్రతినిధి

సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెరబోయిన సోమేష్ ?12.5, గాడే సందీప్ ?60, వినోద్ ?2.22, సత్యనారాయణ?60 చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షులు బండారి శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రకాష్ రెడ్డి , ఈగ ఆంజనేయులు ముదిరాజ్ , హెచ్ఆర్ మోహన్, నెమలి కొండ సునీల్, నర్సింగరావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఏన్కూరు యువతకు గుగులోత్ సర్దార్ బాబు పిలుపు జాబ్ మేళాలో పాల్గొనండి

మన ప్రగతి న్యూస్ /ఏన్కూర్



వైరా నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 24 (శనివారం) వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సారథ్యంలో మరియు సింగరేణి కాలరీస్ సహకారంతో జరగనుంది.యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ సర్దార్ బాబు మాట్లాడుతూ, ఏన్కూరు మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో తప్పక పాల్గొనాలని కోరారు. 80 ప్రైవేట్ కంపెనీల ద్వారా అందుబాటులో ఉన్న 5,000 ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, పాల్గొనే యువతీ యువకులు తమ సర్టిఫికెట్లతో పాటు 5 సెట్ల జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని సూచించారు.

# సుక్క కిరణ్ కుమార్ కి దళిత రత్న అవార్డు

- అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మన ప్రగతి న్యూస్ /కాప్రా ప్రతినిధి

దళిత హక్కులు, ఆత్మగౌరవం కోసం కొనసాగిస్తున్న పోరాటానికి గుర్తింపుగా ఎన్నో యేండ్ల నుండి దళితుల అభ్యున్నతి కోసం పరితపిస్తూ మహనీయుల విగ్రహాలకు పాలాభిషేకాలు మరియు అన్నదానాలు నిర్వహిస్తూ ప్రజా సేవలో పరితపించే ఉప్పల్ డివిజన్ కి చెందిన సుక్క కిరణ్ కుమార్ కి దళిత రత్న అవార్డు నీ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భగా ఆయన ను శుక్రవారం అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ప్రజా సేవలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, కరిపే ప్రవీణ్ సురెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో ఐదు గెదేలు మృతి



మన ప్రగతి న్యూస్ /రామన్నపేట:

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంశోభనాద్రిపురం గ్రామంలో కరెంట్ షాక్ తో ఐదు గెదేలు మృతిచెందడం జరిగింది. పాడి రైతులు జక్కలి అయిలయ్య మూడు గెదేలు,జక్కలి పద్మ ఒక్క గెదే, పోలేపల్లి సత్తయ్య ఒక్క గెదే అన్నారు.ఆ చనిపోయిన గెదేలు ఒక్కొక్కటి గెదే సుమారు ఒక లక్షా నుండి లక్ష యాభై వేల రూపాయలు విలువ చేసేవని గ్రామస్తులు తెలిపారు.మృతిచెందిన గేదెలను చూసి ఆ పాడి గేదెల రైతులు బోరునా ఏడుస్తు బాధపడుతున్నారు.

## పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ ప్రారంభం



మనప్రగతి న్యూస్ / గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :
మర్కుక్ మండలం గణేష్ పల్లి గ్రామంలో ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం నందు రైతులకు 50% రాయితీపై జనుము విత్తనాలను పంపిణీనీ ప్రారంభించినట్లు ఇన్చార్జి మండల వ్యవసాయ అధికారి వసంతరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 50% రాయితీపై పచ్చి రొట్ట విత్తనాలను పంపిణీ చేస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మండలానికి 150 క్వింటాళ్ల జీలుగ మరియు 30 క్వింటాళ్ల జనుము విత్తనాలు కేటాయించడం జరిగిందని దీనిలో ఇప్పుడు 30 క్వింటాల జనుము విత్తనాలు అందుబాటులోకి వచ్చాయని, రైతులు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించి పర్మిట్ రాయించుకొని ఆగ్రో రైతు సేవ కేంద్రం గణేష్ పల్లి కు వచ్చి రాయితీ పోను జనుము 40 కే జి బస్తాకు రూ.2510 లు చెల్లించి తీసుకోవాలని అన్నారు. అలాగే వరిలో కే ఏం ఫ్ 1638, ఆర్ ఎన్ ఆర్ 15048, జే జి ఎల్ 24423, కే ఎన్ ఏం 118 రకాలు ఆగ్రో రైతు సేవ కేంద్రం గణేష్ పల్లి నందు అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాజీ సర్పంచ్ శ్రీరాములు, వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యక యాదగిరి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి విష్ణువర్ధన్ రైతులు పాల్గొన్నారు.

## పలు వివాహా శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



మన ప్రగతి న్యూస్/ రఘునాథపల్లి:
స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని శివునిపల్లి పద్మావతి గార్డెన్స్ నందు జరిగిన రఘునాథపల్లి మండలం గబ్బేట గ్రామ వాస్తవ్యులు జిట్టబోయిన కుమార్ యాదవ్ కుమారుని వివాహా మహోత్సవానికి మరియు మడికొండ సత్య సాయి కన్వెన్షన్ నందు జరిగిన కంది రవీందర్ రెడ్డి కుమారుని వివాహా మహోత్సవానికి మరియు మడికొండలోని శ్రీ రాజ రాజేశ్వరి గార్డెన్స్ నందు జరిగిన చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామ వాస్తవ్యులు మట్ట యాదగిరి గౌడ్ కుమారుని వివాహా మహోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాలలో స్టానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులు తనిఖీ చేసిన ఏవో, ఎస్సై



మన ప్రగతి న్యూస్/ నెల్లికుదురు
నెల్లికుదుర్ మండల కేంద్రంలో గల విత్తనాలు షాపు లను మండల వ్యవసాయ శాఖ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో పత్తి విత్తనాలు, సీడ్ స్టాక్ రిజిస్టర్ లు, బిల్లు బుక్స్ లను స్టాక్ సంబధించిన పి సి లను మరియు ఇన్ వాయిస్ లను వెరిఫై చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి యాస్మిన్, ఎస్సై చిర్రా రమేష్ బాబు మాట్లాడుతూ నాణ్యమైన విత్తనా లని రైతులకు అందించాలని లేనిపక్షంలో తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో, ఎస్ ఐ తదితరులు పాల్గొన్నారు.

## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి



మన ప్రగతి న్యూస్/ బాన్సువాడ:
బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి ఫయాజుల్ల శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్షాలు కురుస్తున్నందున జొన్నలు తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఫయాజుల్ల, బాన్సువాడ, కోనాపూర్ వ్యవసాయ విస్తరణ అధికారి జ్ఞానేశ్వర్, సొసైటీ సిబ్బంది శేఖర్, రైతులు నరేష్ పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలకు వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక సేవలు





- **డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్**

మనప్రగతి న్యూస్/కాళేశ్వరం:
జయశంకర్ భూపాలపల్లి కాళేశ్వర ముక్తేశ్వరాలయం కేంద్రంగా సాగుతున్న సరస్వతి పుష్కరాల కోసం వైద్య ఆరోగ్యశాఖ విస్తృత సేవలు అందిస్తున్నట్లు డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ తెలిపారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ 11 క్యాంపులు ఏర్పాటు చేసి ప్రతిరోజు సుమారు 1000 నుండి 1500 మందికి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాళేశ్వరం, ఓల్డ్ ఈవో ఆఫీస్, గుడి ప్రాంగణంలో రెండు, టెన్ సిటీ, పార్కింగ్ ఏరియా, హరిత హొటల్, జాయ్ రైడ్, గోదావరి మెయిన్ గేట్, విఐపి గాట్ నందు క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగినది ఈ క్యాంపు లలో వైద్యాధికారులు పారామెడికల్ సిబ్బంది విడుదలవారీగా 24/7 విధులు నిర్వహిస్తున్నారు అన్ని విధములైనటువంటి మందులు అందుబాటులో ఉన్నవి దీనితోపాటు 108 వెహికల్స్ 5,బైక్ అంబులెన్స్ 5 అత్యవసర చికిత్స కొరకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారు రిఫరల్ హాస్పిటల్ గా మహాదేవపూర్ సి హెచ్ సి నందు ఏర్పాటు చేశారు, ఈ హాస్పిటల్ నందు నిపుణులైనటువంటి వైద్యులు గైనకాలజిస్ట్, జనరల్ ఫిజీషియన్,పీడియాట్రిక్, జనరల్‌సర్జన్,అనస్థీషియా,మొదలగువారు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారుఎమర్జెన్సీ కేసులను 108 ద్వారా మహాదేవపూర్ సిహెచ్సి సి తరలించడం జరుగుచున్నది. డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, ప్రమోద్ కుమార్, సందీప్, సుస్మిత 24/7 అందుబాటులో ఉండి పర్యవేక్షిస్తు, విధులు నిర్వహిస్తున్నారు. నేటి వరకు 61130మందికి చికిత్స అందించడం, 324 మందిని అడ్మిట్ చేయడం, 19 మందిని వివిధ కారణాల వలన రెఫర్ చేయడం జరిగింది,మరణాలు ఏమీ లేవుముక్తేశ్వర స్వామి వారి సన్నిధిలో జరుగుతున్న సరస్వతి పుష్కరాలలో వచ్చు భక్తులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ కోరారు ములుగు డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గోపాల్ రావు, వరంగల్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య విధి నిర్వహణలో వారి యొక్కసేవలను అందిస్తున్నారు.

# పేద ప్రజల కష్టాలను తీర్చే పార్టీ .....కాంగ్రెస్ పార్టీ

- **పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
- **కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



మన ప్రగతి న్యూస్ /రఘునాథపల్లి :
పేద ప్రజల కష్టాలను గుర్తించి, వారి సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.రఘునాథపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని 42మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 42లక్షల 04వేల 872రూపాయల విలువగల చెక్కులను అలాగే 13మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 9లక్షల 36వేల 500రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూస్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఒక్క రఘునాథపల్లి మండలంలోనే ఏడాదిన్నర కాలంలో 400మంది లబ్ధిదారులకు సుమారు 4కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం పై 8లక్షల కోట్ల అప్పులు ఉన్నా వాటికీ మిత్తిలు కడుతున్న పేద ప్రజల సంక్షేమాన్ని ఆపకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని తెలిపారు. ఆదాయనికి మించి ఖర్చులు ఉండడం వల్ల ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నేరవేరుస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, సన్నాలు పండించే రైతులకుక్వింటాకు 500బోనస్, ఎకరానికి 12వేల రూపాయల రైతు భరోసా వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత కల్పిస్తుందని అందులో భాగంగానే మహిళకు ఫ్రీ బస్ సౌకర్య, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలను మహిళలకు అందిటున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని పేద వర్గాల ఆకలిని గుర్తించి వారికీ కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. ఇప్పటికే 800కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి నిత్యం కృషి చేస్తున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఆర్డివో, తహసీల్దార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు





- **పేదలకు రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేసిన పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్**

మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి:-తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల మరియు సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర ప్రభుత్వం ఏరియా ఆసుపత్రిలో 23వ వార్డు మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో పేదలకు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పాల్గొని పేదలకు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేద ప్రజలు ఆపదలో ఉంటే తానే ఆపదలో ఉన్నట్లుగా భావించి అనునిత్యం ప్రజల మధ్య పేద ప్రజలకు సేవలు చేస్తూ ఎంతోమంది పేద విద్యార్థులను ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఉన్నతమైన చదువులు చదివించి డాక్టర్లను,ఇంజనీర్లను,పైలెట్లను చేసిన ఘనత కోమటిరెడ్డి వెంకటరెడ్డికి దక్కుతుందని అన్నారు.ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధిలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాత్ర కీలకమని అన్నారు.మహాత్మ గాంధీ యూనివర్సిటీ బ్రాహ్మణవెల్ల ప్రాజెక్ట్,శ్రీశైలం సొరంగం పనులు,బీబీనగర్ ఏమ్స్ ఆస్పత్రి కోసం ఎంపీగా ఉన్న సమయంలో 1300 కోట్లు నిధులు తీసుకొని వచ్చి ఆసుపత్రిని అభివృద్ధి చేయించడం జరిగింది.రాష్ట్రంలో అనేక రోడ్లును ఫోర్ లైన్లుగా మార్చి గౌరెల్లి టు భద్రాచలం వయా చత్తీస్గడ్ రోడ్లు వేయించడం మండల కేంద్రాలకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా డబల్ రోడ్డు గ్రామీణ ప్రాంతాల రవాణా సౌకర్యం సులభంగా చేసిన ఘనత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి దక్కుతుందని అన్నారు.కోమటిరెడ్డి వెంకటరెడ్డికి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో మరి ఉన్నతమైన పదులను అలంకరించాలని ఆ భగవంతుని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కైరవకొండ వెంకటేష్,రాచమల్ల రమేష్,శిగ నరేష్ గౌడ్,రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్,పల్లెలరా యాదగిరి,దాసరి మధు,గ్యాస్ చిన్న,బండారు రవివర్ధన్,డాకురి ప్రకాష్,చిన్నగారి బలరాం,జువ్వాడి శ్రీధర్ గౌడ్, రషీద్, షానవాజ్, బట్టు మహేందర్,లింగం,సత్తి,సాయి,ప్రభాకర్,గంగారం,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed published and owned by medaraboina srinivas Gangaputra street, Nersampet, Dist:Warangal, Telangana -506132. Phone 8341423389. Mail id: manapragathinews@gmail.com.rni, TEL.TEL/2014/56375

మన ప్రగతి

శనివారం
24.05.2025

## చర్లపల్లికి రూ.9.25 కోట్ల నిధుల మంజూరు

- కార్పొరేటర్ బొంతు శ్రీదేవి




మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి

చర్ల పల్లి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులకు రూ.9.25 కోట్లు మంజూరైనట్లు కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలు బొంతు శ్రీదేవి అన్నారు. గురు వారం జరిగిన స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం అనం తరం ఆమె మాట్లాడుతూ చర్లపల్లిలోని వివిధ వర్గాల శ్మశానవాటికల అభివృద్ధి కోసం రూ.5.50 కోట్లు మంజూరు అయ్యాయని వివరించారు. కుషాయిగూడ డి-మార్ట్ నుంచి పోచమ్మ దేవాలయం వరకు, సాయినగర్, కృష్ణారెడ్డి నగర్, పద్మావతీ కాలనీ, కుషాయి గూడ, డి-మార్ట్ లైన్, వి.ఎన్.రెడ్డి నగర్, శివసాయి నగర్ ఫేజ్-1, ఫేజ్-2 వరకు వరదనీటి పైప్లైన్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు ఆమోదిస్తూ రూ.3.75 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మేయర్ గద్వాల్ విజయ్ లక్ష్మి కి ఉప్పల్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కీ కార్పొరేటర్ ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించిన కార్పొరేటర్ కు పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు కృతజ్ఞ తలు తెలిపారు.

## మంత్రి కోమటిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రామాంజనేయులు గౌడ్

మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్:-తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్.

## అమ్మ మాట-అంగన్వాడి బాట పై అవగాహన

- ప్లే స్కూల్ లకు దీటుగా అంగన్వాడి కేంద్రాలు.




మనప్రగతి న్యూస్/శంకరపట్నం:

శంకరపట్నం మండలం మెట్పల్లి లో శుక్రవారం జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు మూడు నుండి ఆరేళ్ల లోపు చిన్నారులను అంగన్వాడీ పూర్వ ప్రాథమిక విద్యలో ప్రవేశాలు పొందేలా అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.పద్మ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ఆట వస్తువులు,ప్రీ-ప్రైమరీ విద్య,యూనిఫాంలు అందిస్తున్న విషయాన్ని గ్రామ ప్రజలకు తెలియజేశారు.అంగన్వాడీ కేంద్రాలలో మూడేళ్లలోపు చిన్నారులను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేయాలన్నారు.అక్షర జ్ఞానంతో పాటు వికాసం,ఉల్లాసం,పోషకాహార కేంద్రాలుగా అంగన్వాడీలు ఉన్నాయన్న విషయాన్ని పిల్లల తల్లిదండ్రులకు తెలియజేశారు.సరైన పోషకాహారం అందితేనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని,ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై దృష్టి పెట్టగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశాలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థికి స్ఫూర్తి పౌండేషన్ ఆర్థిక చేయూత



మన ప్రగతి న్యూస్/ ఖమ్మం జిల్లా స్థాపర్

మున్సిపాలిటీ కేంద్రంలోని ఇంజనీరింగ్ చదువుతున్న గంపల ఉమాసాయి దీపక్ ఆర్థిక పరిస్థితుల కారణంగా ఫీజు చెల్లించలేని పరిస్థితిలో స్థానికుల ద్వారా, పత్రికా కథనాల ద్వారా స్ఫూర్తి ఫౌండేషన్ సేవలను తెలుసుకొని తన ఆర్థిక పరిస్థితులను వివరించగా స్పందించిన స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావు ఫౌండేషన్ నిర్వాహకులతో చర్చించి విద్యార్థికి లక్ష 8 వేల రూపాయలు ఫీజు చెల్లించడం జరిగింది. సి ఎస్ సి విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ యాదాద్రి భువనగిరి నందు విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు.స్ఫూర్తి పౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ స్ఫూర్తి పౌండేషన్ ధాతల సహకారంతో స్ఫూర్తి పౌండేషన్ బోర్డు మెంబర్ తేజస్విని, వావిలాల సమక్షంలో విద్యార్థికి తల్లిదండ్రుల సమక్షంలో శుక్రవారం అందించారు. మా ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని ఆపదకాలంలో ఆర్థిక చేయూత అందించినందుకు జీవితాంతం ఋణపడి ఉంటామని తెలిపారు. స్ఫూర్తి పౌండేషన్ దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధ్యాయ శిక్షణలో ఆంగ్లంలో కమ్యూనికేషన్స్ స్కిల్స్ పై శిక్షణా తరగతులు

మనప్రగతి న్యూస్/ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :



లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ స్నేహ మరియు మైత్రి అల్వాల్ లయన్ రమణారావు , పిఆర్ టి యు మర్కుక్ మండల అధ్యక్షులు లయన్ శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో మహర్షి డిగ్రీ కళాశాల కొంపల్లి యాజమాని లయన్ బి. సిద్దు , మర్కూక్ మండల ప్రాథమిక ఉపాధ్యాయులు శిక్షణా కార్యక్రమం లో ఉపాధ్యాయులకు ఇంగ్లిష్ కమ్యూనికేషన్ స్కిల్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు పరిసరాలు , పరిస్థితులకు అనుగుణంగా సంభాషించడం ద్వారా అభ్యాసం చేయాలని, దీనివల్ల విద్యార్థుల విద్యార్థుల్లో బెరుకు, భయం లేకుండా ఇంగ్లీషులో మాట్లాడే అవకాశం ఉంటుందని , ఉపాధ్యాయులందరికీ పాట్సాఫ్ స్పీచ్, టెన్సెస్, వాయిస్ ఎస్ ,డిగ్రీస్ ఆఫ్ కంపారిజన్ పై అభ్యాసం కల్పించారు ఉపాధ్యాయ వర్గం వైపు నుండి చక్కటి స్పందన తో కార్యక్రమం కొనసాగింది. స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు అనంతరం మర్కూక్ మండల విద్యాశాఖాధికారి వెంకటరాములు, మాట్లాడుతూ ఆంగ్లం పట్ల ఉపాధ్యాయులు పట్టు సాధించేలా కమ్యూనికేషన్స్ స్కిల్స్ తరగతి కొనసాగిందని కొనియాడుతూ లయన్ సిద్దు ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మైత్రి అధ్యక్షులు ఎలెక్ట్ యం. రమణారావు, మండల పీఆర్టీయు అధ్యక్షులు లయన్ శ్రీనివాసరావు , ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్, ఆర్పీలు రామకృష్ణ రెడ్డి, శ్రీధర్, భూపతి రెడ్డి మధు బాలకిషన్, దయాకర్ మల్లేశం ఉపాధ్యాయులు కుమార్ చలపతిరావు రజిత, స్వాతి ,శైలజ , సుధీష్ణ ,సరిత, రమ, ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏన్కూరులో న్యూ లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కొత్త బ్రాంచ్ ఘనంగా ప్రారంభం





మన ప్రగతి న్యూస్ /ఏన్కూర్:

విద్యారంగంలో అంకితభావం, అనుభవంతో ప్రసిద్ధి చెందిన న్యూ లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం, ఏన్కూరు గ్రామంలో తమ కొత్త బ్రాంచ్ను ఘనంగా ప్రారంభించింది. స్థానికంగా 15 కిలోమీటర్ల వ్యాసార్థంలోని గ్రామాల విద్యార్థులకు ఆధునిక విద్యా సౌకర్యాలను అందించే లక్ష్యంతో ఈ విద్యా సంస్థ స్థాపించబడింది.ప్రారంభోత్సవ కార్యక్రమానికి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మరియు ఖమ్మం జిల్లా విద్యాధికారి ఎస్. సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై, స్కూల్లోని ఆధునిక సౌకర్యాలు మరియు విద్యా నాణ్యతను ప్రశంసించారు. స్కూల్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని భూమేష్ రావు, స్థానిక సమాజానికి ఉన్నతమైన విద్యను అందించేందుకు తమ నిబద్ధతను వ్యక్తం చేశారు.

న్యూ లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అత్యాధునిక తరగతి గదులు, సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా సౌకర్యాలు మరియు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన ఇతర సౌకర్యాలతో అమర్చబడి ఉంది.

సీబీఎస్ఈ పాఠ్యాంశాలను అనుసరిస్తూ, అకడమిక్, సహపాఠ్య కార్యక్రమాలు, క్రీడలు మరియు జీవన



నైపుణ్యాలలో శిక్షణ అందిస్తుంది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు తరగతులు ప్రారంభించనుంది.ఈ స్కూల్ ఏర్పాటు స్థానిక సమాజంలో విద్యా అవకాశాలను మెరుగుపరచడంలో మైలురాయిగా నిలుస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో ఏన్కూరు మండల విద్యాధికారి రహీంబీ, ఏన్కూర్ ప్రధానోపాధ్యాయులు సైదయ్య, కరస్పాండెంట్ వడ్లమూడి సాయి, గుత్తా వెంకటేశ్వర్ రావు, మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, స్వర్ణ నరేందర్, పొన్నం హరికృష్ణ, జాస్తి జనార్ధన్, లచ్చిరామ్ నాయక్, వేముల రమేష్, మేడ ధర్మారావు, తాళ్లూరి నవీన్,నిమ్మల నాగేశ్వరరావు,మాలోత్ నరసింహారావు, సర్దార్ బాబు, రోహిత్ సాయి, స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి

- గోదాసు పృథ్వీరాజ్



మన ప్రగతి న్యూస్ /రామన్నపేట:

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్న పేట మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్ శుక్రవారం హైదరాబాదులో మంత్రి రోడ్డు భవనాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసి జన్మదిన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి కోమటిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గోలి పింగల్ రెడ్డి

మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీ నగర్:-తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ రహదారి పనులు ప్రారంభం



మన ప్రగతి న్యూస్/ ఖమ్మం జిల్లా స్టాపర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రతిష్టాత్మకంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా అత్యాధునిక హంగులతో ఒకే చోట 2500 విద్యార్థులు విద్యనభ్యసించే విధంగా అవకాశం కల్పిస్తున్నారు. ఈ క్రమంలో మండల పరిధిలోని చెన్నూరు గ్రామపంచాయతీ నందు 25 ఎకరాల ఆవరణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడం జరిగింది.సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ఆదేశాల మేరకు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజదేవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం చెన్నూరు గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి వెళ్లే రహదారి పనులను ప్రారంభించారు. ముందస్తుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం రోడ్డు వెంబడి ఉన్న జింగిల్ క్లియర్స్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సుజాత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, కె.వి.ఆర్, పసుమర్తి మోహన్ రావు, మాదాల వెంకటేశ్వరరావు, మాదాల గోపాలరావు, మండవ శ్రీనివాసరావు, కొడిసేన బాబురావు, శిరసాని జమలయ్య, కాకర్ల రామకృష్ణ, తోడేటి సురేష్, చల్లా లక్ష్మీనారాయణ, శ్రీరామకృష్ణ ,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవు - కలెక్టర్

- రైతులు ఆందోళన చెంద వద్దుజి



మన ప్రగతి న్యూస్/ భూదాన్ పోచంపల్లి:

రైతులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హనుమంతా రావు ఆదేశించారు. శుక్రవారం నాడు భూదాన్ పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని ముక్తాపూర్, మండల పరిధి లోని జూ లూరు, శివారెడ్డి గూడెం,దంతూరు, జిబ్లాక్ పల్లి గ్రామాలలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించి, తనిఖీ చేశారు.

ధాన్యం కుప్పలను,ధాన్యం నింపినబస్తాలను,తేమ శాతాన్ని పరిశీలించారు. వివరాలను,పరిస్థితులను గూర్చి మండల అధికా రులను, కొనుగోలు కేంద్రాల సిబ్బందిని , రైతులను అడిగి తెలుసుకున్నారు.జూలూరు కొనుగోలు కేంద్రంలో జాలి మిషన్ పనిచేయడం లేదని తెలుసుకొని ఆగ్రహం వ్యక్తంచేశారు.సాయం త్రంలోగా బాగు చేయిం చాలని ఆదేశించారు.రైతులకు ఇబ్బందులు కలగజేస్తే చర్యలు తప్పవు అని హెచ్చరించారు. లారీలు సరిపడా పంపా లని, లారీలు వచ్చిన వెంటనే ఖాళీ చేయాలని రైస్మిల్ యాజమానులకు సూచించారు.వర్ష సూచన ఉన్నందున జిల్లా యంత్రాంగమంతా సందర్శించి,పరిశీలించడం జరుగుతుందన్నారు.ధాన్యం కొను గోల్లను త్వరితగతిన పూర్తి చేయ నున్నా మన్నారు. ఇందుకు జిల్లా యంత్రాం గం చురుకుగా పని చే యడం జరుగు తుంద న్నారు .రైతుల ఆందోళన చెందాల్సిన అవ సరం లేదన్నారు.లారీల ,హమాలీల, కాంటాల, టా ర్పాలిన్ల కొరత లేదన్నారు. జాలి మిషన్లను సమకూర్చడం జరిగిందన్నారు.కొన్ని కేంద్రాల మినహా మిగతా అన్ని కేంద్రా లలో ఈనెల 27వ తేదీలోగా పూర్తి చేయడం జరుగు తుందనీ కలెక్టర్ పేర్కొ న్నారు.

# శ్రీ మల్లికార్జున గొల్లకేతమ్మ సమేత భ్రమరాంబిక కళ్యాణ మహొత్సవం



మన ప్రగతి న్యూస్ /రామన్నపేట:

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం జనంపల్లి గ్రామంలో శు క్రవారం నిర్వహించిన శ్రీ మల్లికార్జున గొల్లకేతమ్మ సమేత భ్రమరాంబిక కళ్యాణ మహొత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం,మాజీ ఎంపిటిసి వేమవరం సుధీర్ బాబు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు



మనప్రగతి న్యూస్ /యాదాద్రి భువనగిరి ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి:-తెలంగాణ ఆర్ అండ్ బి మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగల్ రెడ్డి,పొట్టోల శ్యామ్ గౌడ్,గడ్డం బాలకృష్ణ గౌడ్,బింగి శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ నాయకులు సోమశివ కుమార్, విజయ్,జిట్టా జశ్వంత్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళ పట్టాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారే



మన ప్రగతి న్యూస్/ములకలపల్లి

ములకలపల్లి మండలం రామచంద్రాపురం గుట్టగూడెం పూసుగూడెం వికే రామవరం సీతారాంపురం మాదారం గ్రామపంచాయతీల లో ఇందిరమ్మ ఇళ్లలి కు ఎంపికైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారులి పట్టాలు పంపిణీ చేసినారు నిరుపేదలకు మాత్రమే మొదటిసారి కేటాయిస్తున్నామని ఎల్ వన్ ఎల్ టు ఎల్ త్రీ లో ఉన్నటువంటి మిగిలినవారికి దశల వారీగా ఇండ్లు మంజూరు చేస్తామని ఎవరు అధైర్యపడాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు కార్యక్రమంలో ములకలపల్లి మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి ఎంపీడీవో రేవతి , సీనియర్ హౌసింగ్ ఏఈ శ్రీధర్ ఐబీఏఈ రామన్ , మాజీ సర్పంచులు కారం సుధీర్ కుమార్, భూక్య పత్తిలాల్ ములకలపల్లి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యునికి ఆర్థిక సహాయం





మన ప్రగతి న్యూస్/ములకలపల్లి

ములకలపల్లి మండల పరిధిలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన కాసులు గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలు అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు చేసి వస్తున్న క్రమంలో యాక్సిడెంట్ అయింది. ఈ యాక్సిడెంట్లో కాలు విరిగి మంచం మీద ఉన్న తోటి గ్రామీణ వైద్యునికి ఆర్థిక సహాయం చేసిన ములకలపల్లి మండల ఆర్ఎంపి యూనియన్ గ్రామీణ వైద్యులు ఆర్ఎంపి డబ్ల్యూ యూనియన్ నుండి ఆర్థిక సహాయం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు ఆర్ఎంపీడబ్ల్యూఏ యూనియన్ జిల్లా అధ్యక్షులు బండి కొమురయ్య, మండల అధ్యక్షులు విశ్వాస్, మండల సెక్రెటరీ రఫీ, తోటి గ్రామీణ వైద్యులు నాగరాజు, రాంబాబు, రాము, సుబ్రహ్మణ్యం, వేంకటేశ్వరావు, గంటా వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం..ఇంటింటా సౌభాగ్యం

- ఇందిరమ్మ ఇండ్ల ప్రోసిడింగ్ పత్రాలు అందించిన ఎమ్మెల్యే.



మన ప్రగతి న్యూస్/శంకరపట్నం:

శంకరపట్నం మండలం లో శుక్రవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అర్హులైన లబ్ధిదారులకు భూమి పూజ చేసి,పనులు ప్రారంభించారు.తాటికల్ లో 38, కేశవపట్నం లో 53,ఆముదాలపల్లి లో 18 లబ్ధిదారులకుప్రోసిడింగ్ పత్రాలను అందించారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేని అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు.అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని పుకార్లు నమ్మవద్దని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ సక్రమంగా లేకపోయినా ఆరు గ్యారంటీలను అమలు చేయడానికి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో నిబంధనలకు అనుగుణంగా నాణ్యత నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అర్హులైన పేదవాడికి సొంతింటి కలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. మండల పరిధిలోని అర్హులైన 32 మంది లబ్ధిదారులకు రూ.7.13 లక్షల సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ అధికారులతో కలిసి లబ్ధిదారుల కుటుంబాలకు అందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సురేఖ,ఎం.పీ.డీ.వో కృష్ణ ప్రసాద్,ఎం.పీ.ఓ ప్రభాకర్,పి.డి. గంగాధర్,గృహ నిర్మాణ సంస్థ డివిజనల్ ఇంజనీర్ వెంకటరమణ, ఏ.ఈ. ఆలీ,టిపిసిసభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల అధ్యక్షుడు బసవయ్య,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కవ్వ పద్మ, మండల మహిళా అధ్యక్షురాలు చింతరెడ్డి పద్మ, గట్టు తిరుపతి,ఉప్పుగల్లు మల్లారెడ్డి,బండారు తిరుపతి,జనగం అనిల్,దుర్గం తిరుపతి,జనగం శ్రీనివాస్, వివిధ గ్రామాల మండల,గ్రామ స్థాయి నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతే మన ఆరోగ్యానికి శ్రీరామరక్ష

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కుకునూరుపల్లి వైద్యాధికారిణి. డాక్టర్ ,అఖిల.



మనప్రగతి న్యూస్/ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :

సిద్దిపేట జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కుకునూరుపల్లి పరిధిలోని రిమ్మనగూడ గ్రామంలో డ్రై-డే ఫ్రై-డే కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ నుండి దాతర్ పల్లి రోడ్డు వరకు,దోకి స్వామి ఇంటి నుండి అంగన్వాడీ టీచర్ ఇంటి వరకు కమ్మ యాదగిరి ఇంటి నుండి చిప్ప నరసింహులు ఇంటి వరకు గ్రామపంచాయతీ నుండి జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ వరకు మరియు గ్రామంలో ప్రధాన వీధుల గుండా ఇంటింటికి తిరిగి హెల్త్ ఎడ్యుకేషన్ ఇవ్వడం జరిగింది. ఇంటి పరిసరాలలో .మురుగునీటి గుంటలు లేకుండా చూసుకోవాలని ,ఇంటి ని ఏప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని పగిలిన కుండలు, టైర్లు, కొబ్బరి చిప్పలు, లేకుండా నీటి నిలువ లేకుండా చూసుకోవాలని ప్రజలను చైతన్యవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ అఖిల గారు మాట్లాడుతూ ఋతుపవనాలు త్వరలో వస్తున్నాయని రాబోయే వర్షాకాలంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఇంటి పరిసరాలను మురికి నీటి గుంటలు లేకుండా చూసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై- డే ఫ్రై-డే పాటించి ఇంటిలో అపరిశుభ్రంగా ఉన్న పనికిరాని వస్తువులను బయటపడేసి, ఇంటిని, ఇంటి పరిసరాలను శు భ్రపరచుకోవాలన్నారు. ఇంట్లో ఉన్న చెత్తాచెదారని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, ఇంటిలోకి దోమలు రాకుండా దర్వాజలకు, కిటికీలకు, జాలిలు బిగించుకోవాలని ఓడ మాస్, గుడ్ నైట్ వాడి దోమల నుండి రక్షణ పొందాలన్నారు.నిద్రిస్తున్న సమయంలో దోమతెరలు వాడాలని, వేడివేడి ఆహార పదార్థాలు తినాలని, ఎవరికైనా జ్వరాలు, జలుబు, వాంతులు, విరోచనాలు ,అయితే వెంటనే గ్రామంలో ఆశ వర్కర్స్ గాని, స్థానిక ప్రథమ వీధి దావకానకు కు గాని దగ్గరలో ఉన్న హాస్పిటల్లో సంప్రదించగలరని కోరనైనది. ఈ కార్యక్రమంలో గజ్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ బి. శ్రీనివాస్ ఎం. పి. హెచ్. ఈ.వో .ప్రేమ్ చందు. హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, ఫీల్డ్ వర్కర్ .రమేష్, విలేజ్ సెక్రెటరీ రామకృష్ణారెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది యాదగిరి నర్సింలు, స్థానిక ,ఏఎన్ఎం మంజుల ,ఆశ వర్కర్లు హేమలత ,దర్గమ్మ, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినారు.

# డీసీఎం, ట్రాక్టర్ల లో లోడ్ల కొద్ది పశుగ్రాసం ఇతర చోట్లకు

- ఇతర చోట్ల పశువుల కోసం పశు గ్రాసం అంది స్తున్న మండలం



మన ప్రగతి న్యూస్/ భూదాన్ పోచంపల్లి:

ఇతర చోట్ల పశువుల కోసం డీసీఎం , ట్రాక్టర్ ల లోడ్ల కొద్ది పశు గ్రాసం(ఎం డు గడ్డి, వరిగడ్డి) భూదాన్ పోచంపల్లి మండలం నుం డి ప్రతినిత్యం తరులుతూ ఉండడం జరుగుతుంది. యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి డివిజన్లోని భూదాన్ పోచంపల్లి మండలం లో మూసి పరివాహక ప్రాంతమైనందున మండల రైతులు వరి పంటను అధికంగా దిగుబడి చేస్తుంటారు. తమ పశువులకు అవసరమైనంత గడ్డిని తీసుకొని, మిగతా గడ్డిని ఆయా చోట్ల నుండి వచ్చి న రైతులకు, వ్యాపారుల కు విక్రయిస్తుం టారు. ఇక్కడి రైతుల నుండి కొనుగోలు చేసిన పాశుగ్రాసాన్ని తమ తమ ప్రదేశాలకు తీసుకవెళ్తారు.

దీంతో ఇక్కడ ప్రతినిత్యం ట్రాక్టర్లు, డీసీఎంలలో పశు గ్రాసాన్ని తీసుకెళ్లడం కనిపిస్తుంది.

మన ప్రగతి
RNI-TEL/2014/56376
శనివారం
24.05.2025

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జారే



మన ప్రగతి న్యూస్/ములకలపల్లి

ములకలపల్లి మండలం మాదారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ముదిగొండ శివ సోదరుడు ముదిగొండ ప్రశాంత్ వివాహ వేడుకలో పాల్గొని మరియు ములకలపల్లి మండల కేంద్రానికి చెందిన పల్లపు ప్రతాప్ వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు (మాజీ)తాండ్ర ప్రభాకర్ మరియు ములకలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

## కొత్తగూడెం గ్రామంలో ఘనంగా జరుగుతున్న నాభిశిల బొడ్రాయి పండుగ ఉత్సవాలు



మన ప్రగతి న్యూస్ /రామన్నపేట:

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కొత్తగూడెం గ్రామంలో జరుగుతున్న నాభిశిల బొడ్రాయి పండుగ తృతీయ వార్షికోత్సవాల్లో భాగంగా మొదటి రోజున వేద పండితులు జయరామశాస్త్రి ఆధ్వర్యంలో లక్ష్మి గణపతి పూజ, నవగ్రహ పూజ, నాభి శిలకు అభిషేకం, హెూమం చేయడం జరిగింది.అలాగే కొత్తగూడెం, లక్ష్మాపురం గ్రామాల ప్రజలు ఉమ్మడిగా గ్రామ దేవతలైన కంఠమహేశ్వర స్వామి, పెద్దమ్మ తల్లి మొదలైన దేవతలకు ఉత్సవ పూజలు జరిపించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం, లక్ష్మాపురం గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సీపీఐ మేడ్చల్ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయండి

- డీజీ.సాయిలు గౌడ్, సీపీఐమేడ్చల్ జిల్లా కార్యదర్శి




మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి

ఈసీఐఎల్ కుషాయిగూడ బస్ డిపో ఎదురుగా ఉన్న బంజారా ఫంక్షన్ హాల్ లో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా 4వ మహాసభలను నిర్వహించనున్నట్లు సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి డీజీ. సాయిలు గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి డీజీ. సాయిలు గౌడ్ మాట్లాడుతూపేద, మధ్య తరగతి,బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీపీఐ అహర్నిశలు శ్రమిస్తుందన్నారు. పాలకవర్గాలు అధికారం కోసం తాపత్రయం పడి, ఎన్నికల వ్యవస్థను ధన దాహంతో నింపుతున్నారే తప్ప ప్రజా ఆమోదయోగ్యమైన విధానాలను అవలంభించడం లేదన్నారు.25వ తేదీ ఉదయం 11గంటలకు ఈసీఐఎల్ చౌరస్తా నుండి బంజారా ఫంక్షన్ హాల్ వరకు భారీ ప్రదర్శన, ప్రతినిధుల సభ నిర్వహించనున్నట్లు, ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సీపీఐ శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్. బోస్ లు హాజరుకానున్నట్లు, ఈ మహాసభకు జిల్లా నలుమూలల నుండి సీపీఐ శ్రేణులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శులు జీ. దామోదర్ రెడ్డి, ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్ రావు, శంకర్ పాల్గొన్నారు.

## కీలక బాధ్యతలు చేపట్టిన ఎంపీడీకే అరుణమ్మ

- హార్శ్యం వ్యక్తం చేసిన బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి.



మన ప్రగతి న్యూస్ /నర్వ

ఫుడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా కన్సల్ టేటివ్ కమిటీ తెలంగాణ చైర్పర్సన్ గా మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ ను నియమించి కీలక బాధ్యతలు ఇవ్వడం సంతోష దాయకమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి. హార్శ్యం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ అడుగు జాడల్లో నడుస్తూ వక్ఫ్ బోర్డు విజయవంతం కావడంలో కీలక పాత్ర పోసించిన జేజమ్మ ఎఫ్సీఐ. తెలంగాణ రాష్ట్ర కమిటీ బాధ్యతలు అప్పగించడం, ఎఫ్సీఐ బలోపేతం కావడానికి అరుణమ్మ గారి కృషి ఎంతో అవసరమని గుర్తించి పదవి కట్టబెట్టడం ఆనందదాయకమని బంగ్ల లక్ష్మికాంత్ గారు అన్నారుఆహార ఉత్పత్తులు, ధాన్యం సేకరణలో నూతన ఒరవడిని తీసుకొచ్చి తెలంగాణ పేరును దశదిశల తీసుకపోయే విదంగా కృషి చేసే జేజమ్మకు జేజేలు పలుకుతూ, శాలువాతో మర్యాదపూర్వకంగా సన్మానించారు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

# నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు






- ప్రతి ఉపాధ్యాయుడు మార్గదర్శకుడే వందేమాతరం రవీందర్

మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి :

నవ సమాజాన్ని తీర్చిదిద్దే నిర్మాతలు ఉపాధ్యాయులేనని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు తక్కల్లపల్లి రవీందర్ గత నాలుగు రోజులుగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నరసయ్య అధ్యక్షతన నిర్వహించబడుతున్న ఐదు రోజుల ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్ హాజరై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజాన్ని మార్పు చేసే గొప్ప అవకాశం ఉపాధ్యాయులకు మాత్రమే ఉన్నదన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు మార్గదర్శకుడై ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకోవడంలో ముఖ్య పాత్ర పోషిస్తారన్నారు.ప్రభుత్వ పాఠశాలలు బాగుపడినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.ఎంతో మంది మేధావులు,నాయకులు,గొప్పవారు అందరు కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే అని కొనియాడారు.ప్రతి ఉపాధ్యాయుడు ప్రేమతో విద్యార్థుల మనసును గెలుచుకున్నప్పుడే ఉన్నతమైన వ్యక్తులుగా ఎదిగి వారు గమ్యాన్ని చేరుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని 35 ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల నుండి 100 మంది ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు శిక్షణ తరగతులకు హాజరవుతున్నారు.8 మంది రిసోర్స్ పర్సన్స్ తెలుగు,గణితం,ఇంగ్లీషు విజ్ఞాన శాస్త్రాలలో ప్రత్యేక శిక్షణను అందిస్తున్నారు.మండల విద్యాశాఖ అధికారి పోదుగంటి నరసయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసే ప్రతి కార్యక్రమాన్ని కూడా విద్యార్థులకు అందే విధంగా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులను నమోదు చేయడానికి కృషి చేయాలని,తల్లిదండ్రులను గ్రామ ప్రజా ప్రతినిధులను, యువకులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో రెండు జతల ఉచిత స్కూల్ యూనిఫార్మ్,వారానికి మూడు కోడిగుడ్లతో పౌష్టికాహారంతో మధ్యాహ్న భోజనాన్ని అందిస్తూ, ఉచిత పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు అందించి. మంచి శిక్షణ పొందిన ఉపాధ్యాయుల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో బోధిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ శిక్షకులుగా సూర్య ప్రకాష్, శేషగిరిరావు, ప్రణయ్, శ్రీనివాస్, ఏకాంబరం, క్రాంతి కుమార్, రమేష్, ప్రధానోపాధ్యాయులు ఇమ్మడి అశోక్, చిదురాల శ్రీనివాస్,దోకూరు రాములు, తండ మల్లయ్య, వెంకటేశ్వరరావ, శైలజ, సరళ, ఎంఆర్సి సిబ్బంది రమేష్, అరుణ కిషన్ సరేష్, సునీత, సాంబయ్య, ,మల్లేష్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్నింటిలో భాగస్వాములు కావాలి.

- నాయిని చెరువును మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తాం.
- మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్..




మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్

జమ్మికుంట తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉమెన్ ఫర్ ట్రీస్ అమృత్ 2.0 లో భాగంగా మహిళలు అన్ని కార్యక్రమాలలో భాగస్వాములు అయి అర్థిక పురోగతిని సాధించాలని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువు ప్రాంతంలో మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, మెప్మా డీఎంసీ శ్రీవాణి, మెప్మా ఇంచార్జి టి.ఎం.సి. జ్యోతి, సీ.ఎల్ ఆర్పీ మంజులలు పరిశీలించి, సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, మెప్మా డీఎంసీ శ్రీవాణిలు మాట్లాడుతూ మహిళా సంఘంలోని సభ్యులు రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటి, జియో ట్యాగ్ ద్వారా వాటిని విధిగా సంరక్షించాలన్నారు. మొక్కలు సక్రమంగా పెరిగే విధంగా పూర్తి భాద్యత సంఘ సభ్యులదే ఉంటుందని అయన అన్నారు. వర్షాకాలంలో కానీ, చలి కాలంలో కానీ, ఎండ కాలంలో కానీ వాటిని సంరక్షించి, వాటి పరిరక్షించాలని అయన పిలుపు నిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రానున్న రోజుల్లో నాయిని చెరువును మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేయబోతున్నట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అర్పిలు, సంఘ సభ్యులు, ఈ శ్రీ కాంత్, పలువురు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే వార్త శ్రీహరి



మన ప్రగతి న్యూస్ /నర్వ

మక్తల్ నియోజకవర్గం లోని ఆయా మండలాల్లో శుక్రవారం జరిగిన వివాహ శుభ కార్యక్రమాల వేడుకల్లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మక్తల్ మండలంబూత్పూర్ గ్రామంలో జరుగుతున్న పలు వివాహ శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన అనంతరం బత్తేలయ్య మనువడి డోలారోహణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఇదే విధంగా నర్వ మండలం ఊట్కూరు మండలం తదితర గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు . ఈ కార్యక్రమాలలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం



మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్:-తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ సహకారంతో బీబీనగర్ ఎయిమ్స్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## నూతన తహసిల్దార్‌ను కలిసిన రేషన్ డీలర్లు..



మన ప్రగతి న్యూస్/ నడికూడ:

నడికూడ మండల తహసీల్దార్ కార్యాల యంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ గుజ్జుల రవీందర్ రెడ్డి ని.. డిప్యూటీ తహసీల్దార్ సత్య నారాయణ ఆధ్వర్యంలో.. శుక్రవారం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గడ్డం సర్వేశం, ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్ లు శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితో పాటు రేషన్ డీలర్లు.. దుప్పటి కిష్టయ్య (సుమన్), చిదిరిక సుమలత, రమేష్, అరుణ్, కుమార్, రమేష్, తదితరులు న్నారు.

## పైపు ను,సర్వీస్ వైర్ ను ఎత్తుకెళ్లిన దుండగులు



మనప్రగతి న్యూస్/శంకరపట్నం:

శంకరపట్నం మండలం కేశవపట్నం జనగం వెంకటలక్ష్మి వ్యవసాయ క్షేత్రానికి సంబంధించిన 20 మీటర్ల పైపు,30 మీటర్ల సర్వీస్ వైరును ఎత్తుకెళ్లినట్లు బాధితురాలు కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.శుక్రవారం వ్యవసాయ నార్మడిని సిద్ధం చేయడానికి బావి దగ్గరికి వెళ్ళింది.వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లడంతో కరెంటు స్తంభం నుండి సర్వీస్ వైర్,పైపు లను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు గుర్తించింది.వీటి విలువ దాదాపు రూ.20 వేల వరకు ఉంటుందని బాధితురాలు తెలిపింది.ఎత్తుకెళ్లిన దుండగులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆమె కోరింది.